RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932



PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 36 శుక్రవారం 12 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-


## భాగ్యనగరంలో
# దంచికొట్టిన భారీ వర్షం

- హయత్‌నగర్ వద్ద మునిగిపోయిన జాతీయ రహదారి
- హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- జలమయమైన రహదారులు, ట్రాఫిక్‌కు అంతరాయం
- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జలదిగ్బంధంలో జాతీయరహదారి
- పలు కాలనీల్లో వరద నీరు రహదారులను ముంచెత్తింది
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- ఇటీవల కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం



హైదరాబాద్ నగర ప్రజలను వర్షాలు వదలడం లేదు. ఇటీవల కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం పడింది. మధ్యాహ్నం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం సుమారు 2 గంటలుగా కురుస్తోంది. ఎల్బీనగర్?, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. - మిగతా 2 లో

# బోధన్‌లో ఉగ్రమూలాలు


- యువకుడిని అదుపులోకి తీసుకున్న దిల్లీ పోలీసులు
- బోధన్‌లో యువకుడి అరెస్ట్
- యాప్‌లో చూసి ఆయుధాల తయారీ
- యువకుడి వద్ద ఎయిర్ పిస్టల్ స్వాధీనం
- యువకుడు నిజామాబాద్ నగరంలో బీ-ఫార్మసీ చదువుతున్నట్లు సమాచారం
- చురుకుగా ఉగ్రవాదులకు సంబంధించిన యాప్‌లో ఆయుధాలు, మందు గుండు సామగ్రి తయారీ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని సమాచారం



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అనుమానిత ప్రాంతాల్లో బుధవారం దిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సమీపంలోని - మిగతా 2 లో

## 'శబరిమల విగ్రహాల బంగారు పూతలను తిరిగి ఇవ్వాలి'

- ఆదేశాలు జారీ చేసిన కేరళ హైకోర్టు
- దేవస్థానం కమిషనర్‌తో సహా ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ
- అనుమతి లేకుండా బంగారు పూతను తరలించడం సరికాదని, అది కోర్టు ఆదేశాలకు విరుద్ధమని దేవోస్వం బోర్డును బెంచ్ ఎత్తి చూపింది
- వివరణాత్మక నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది
- భద్రతా నిబంధనల ప్రకారమే బంగారు ఆభరణాలను తీసుకెళ్లామని బోర్డు ఇచ్చిన సమాధానం పట్ల హైకోర్టు అసంతృప్తి వ్యక్తం




అనుమతి లేకుండా చెన్నైకి తీసుకెళ్లిన శబరిమల ద్వారపాలక విగ్రహాల బంగారు పూతను తిరిగి ఇవ్వాలని కేరళ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతి లేకుండా బంగారు పూతను తరలించడం సరికాదని, అది కోర్టు ఆదేశాలకు విరుద్ధమని దేవోస్వం బోర్డును బెంచ్ ఎత్తి చూపింది. వివరణాత్మక నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. భద్రతా నిబంధనల ప్రకారమే బంగారు ఆభరణాలను తీసుకెళ్లామని బోర్డు ఇచ్చిన సమాధానం పట్ల హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

అలా చేయడం సరికాదు!

- మిగతా 2 లో

# భారత్, మారిషస్ ఒకే కుటుంబం

- ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం
- వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని మోదీ భేటీ
- భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు
- మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు
- స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు



భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు.

స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులు
- అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి రూ. 5 కోట్లు జమ
- గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సోషల్ మీడియాలో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అటవీ అమరవీరుల కుటుంబాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వారి సంక్షేమ నిధికి రూ. 5 కోట్లను జమ చేసినట్టు వెల్లడించారు. ఇందుకు గాను సీఎం చంద్రబాబుకు - మిగతా 2 లో

## లిక్కర్ స్కాంలో
# సిట్ దూకుడు

- జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు
- లిక్కర్ స్కాంలో ఆర్థిక లావాదేవీలపై సిట్ ప్రత్యేక దృష్టి
- కీలక డాక్యుమెంట్లు బయటపడే అవకాశాలు
- సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు
- హైదరాబాద్-విశాఖల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి
- మరోవైపు లిక్కర్ స్కాంలో మధ్యంతర బెయిల్ గడువు ముగియటంతో ఎంపీ మిథున్‌రెడ్డి జైలులో లొంగిపోయారు



లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు జరుగనున్నట్లు తెలుస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3-స్నేహ హౌస్, బంజారా హిల్స్-రోడ్ నెంబర్ 2 - సాగర్ సొసైటీ, కాటేదాన్-రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్1లో సిట్ సోదాలు జరుగుతున్నాయి. - మిగతా 2 లో

## ప్రత్యేక విమానంలో నేపాల్ నుంచి
## సురక్షితంగా రాష్ట్రానికి 144 మంది




మంత్రి నారా లోకేశ్ చొరవతో అధికారుల చర్యలు

పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు

తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

నేపాల్ నుంచి పలువురు యాత్రికులను సురక్షితంగా రాష్ట్రానికి

విశాఖలో 104 మందిని దించి, ఆ తర్వాత మిగిలిన 40 మందిని తిరుపతి

విమానాశ్రయానికి చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు

ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి

రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు

## తుంగభద్ర, కాటన్ బ్యారేజ్‌లకు
## కొత్త గేట్లు..!




కీలకమైన ప్రాజెక్టులు, బ్యారేజ్ లకు సకాలంలో మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది

పలు డ్యామ్ లకు కొత్త గేట్ల బిగింపుతో పాటు మరమ్మత్తులు కూడా చేపడతామన్నారు

గతేడాదితో పోల్చితే గ్రౌండ్ వాటర్ , మేజర్, మీడియం రిజర్వాయర్ లలో నీటినిల్వలు పెరిగాయన్నారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

# సంపాదకీయం

## ఉపరాష్ట్రపతికి సమున్నత బాధ్యత



'మాన్యత, ఉదాత్తత, విజ్ఞత, వివేకం, ఘనత, గాంభీర్యం ఆయనతో పాటుగానే సభామందిరంలోకి పాదం పెట్టేవి' – తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సభా సారథ్యం గురించి ఆయన హయాంలో రాజ్యసభ సభ్యుడుగా ఉన్న ఈ దినపత్రిక సంస్థాపక సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు రాసిన మాటలవి. మంగళవారం నాడు మన 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ తన కొత్త విధులను ఆ దార్శనిక పథ నిర్దేశకుడి స్ఫూర్తితో నిర్వర్తించినప్పుడే, తన బిడ్డ సార్థకనామధేయుడు కావాలన్న మాతృమూర్తి జానకీ అమ్మాళ్ మనోభీష్టాన్ని నెరవేర్చినవారవుతారు. భారత రాజ్యాంగం ఆవిష్కరించిన ఉత్తమ పాత్ర ఉపరాష్ట్రపతి పదవి. మన అధికార వ్యవస్థలో రెండో అత్యున్నత పదవి అయిన ఉపరాష్ట్రపతి భావనను అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించినప్పటికీ మన పార్లమెంటరీ పాలనా వ్యవస్థ పరిధిలో ఒక విశిష్టతను సంతరించుకున్న రాజ్యాంగ బాధ్యత అది. ఉపరాష్ట్రపతి ప్రాథమిక విధి రాజ్యసభ (పార్లమెంటు ఎగువసభ)కు అధ్యక్షత వహించడం, దాని కార్యకలాపాలకు పక్షపాత రహితంగా మార్గనిర్దేశం చేయడం. ఈ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో సర్వేపల్లిదే సమున్నత స్థానం. ఆయన తరువాత ఆ పదవిని అధిష్ఠించిన వారిలో ఒక్కరు మినహా తమ బాధ్యతలను ప్రశస్తంగా నిర్వహించినవారే. 14వ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దురదృష్టవశాత్తు తన వ్యవహార సరళితో వివాదాస్పదుడై పదవీకాలం మధ్యలోనే నిష్క్రమించవలసివచ్చింది. ఆ రాజ్యాంగ పదవి మాన్యతను వివాదాల గ్రహణం నుంచి విడిపించి సమున్నతపరచవలసిన బృహత్తర బాధ్యత కొత్త ఉపరాష్ట్రపతిపై ఉన్నది.ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొనే లోక్‌సభ (పార్లమెంటు దిగువసభ) సభ్యులకు భిన్నంగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ సభ్యులు దేశ సమస్యలు, పాలనా వ్యవహారాలు, విస్తృత సమాజ సంబంధ విషయాలపై భావావేశరహిత, విజ్ఞాన సాధికారతతో. సమగ్ర చర్చలు జరిపి ప్రభుత్వానికి సరైన విధాన నిర్దేశం చేస్తూ ప్రజాస్వామ్య పరిపూర్ణతకు దోహదం చేయగలరని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ కారణంగానే సాధారణ రాజకీయవేత్తలకు బదులుగా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులు సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఎగువ సభలో ఉండాలని ఆశించారు. అయితే ఇటీవలి కాలంలో రాజ్యసభ సమావేశాలు రాజ్యాంగ నిర్మాతల అభిమతానికి భిన్నంగా ఉంటున్నాయనేది సామాన్యులూ గ్రహించిన సత్యం. పార్లమెంటరీ చర్చలు ప్రభావదాయకంగా, ప్రయోజనకరంగా ఉండాలంటే సభాపతులు తమ విధులు నిష్పాక్షికంగా నిర్వర్తించడంతో పాటు సభా కార్యక్రమాల నిర్వహణలో పాటిస్తున్న నియమ నిబంధనల్లో మౌలిక మార్పులు తీసుకురావలసిన అవసరమున్నది. ఇప్పుడు అనుసరిస్తున్న ఈ నియమ నిబంధనలు వలసపాలకుల కాలం నాటి నిబంధనావళి నవీకరణలే. స్వాతంత్ర్యానికి పూర్వం చట్టసభలు పరిపాలకులకే అనుకూలంగా ఉండేవి. పాలనాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పార్లమెంటరీ చర్చలను నియంత్రించడమే ఆ నియమ నిబంధనల లక్ష్యంగా ఉండేది. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యంలో మన చట్టసభలు అసంకల్పితంగా వలసపాలకుల లక్ష్యపరిపూర్తికి అనుకూలమైనవిగా మారిపోవడం మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య దౌర్భాగ్యం. ఈ శోచనీయ పరిస్థితిని తొలగించి, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించిన విధంగా రాజ్యసభను 'వివేచనా నిలయం' (హౌస్ ఆఫ్ రీజన్)గా తీర్చిదిద్దాలి. ఇందుకు గౌరవనీయ సభ్యులతో సంప్రతింపులు, సమాలోచనలు జరిపి, సభా కార్యక్రమాల కొత్త నిబంధనావళి రూపకల్పనకు కొత్త ఉపరాష్ట్రపతి పూనుకోవాలి. గతం (2007%-%17)లో ఈ అత్యున్నత పదవిని నిర్వహించిన హమీద్ అన్సారీ తన పదవీ విరమణ చివరిరోజున ఇలా అన్నారు: ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యంలో ప్రజాస్వామ్యం బాగా వేళ్లూనుకున్నది. ఓటర్లు మరింత అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొంటున్నారు. రాజకీయ రంగంలో పరిణామాలపై సామాన్యులూ విశేష శ్రద్ధ చూపుతున్నారు. అయితే దేశంలో వివిధ స్థాయిలలో రాజకీయ సంస్థలు పనిచేస్తున్న తీరు ఉండవల్సిన విధంగా ఉండడం లేదు'. తన కర్తవ్య పాలనలో సీపీ రాధాకృష్ణన్ ఈ మాటలను సదా గుర్తుంచుకోవాలి.స్వాతంత్ర్యోద్యమంలోను, ఆ తరువాత మన నాయకులు అనుసరించిన భావసమైక్యతా విధానం మరింత పరిపుష్టమయ్యేందుకు రాజ్యసభ చర్చలు దోహదం చేయాలి. గాంధీజీ ప్రాధాన్యమిచ్చిన వికేంద్రీకరణ పద్ధతులు, పూలే%-%అంబేడ్కర్‌ల సామాజిక న్యాయ దార్శనికత, గ్రామీణ ఉపాధికల్పనకు చేతివృత్తులను అభివృద్ధిపరచాలనే కమలాదేవి ఛటోపాధ్యాయ ఆలోచన, లౌకికతత్వంలో నెహ్రూ అచంచల విశ్వాసం మొదలైన భావస్రవంతులు ప్రజా జీవితంలో మరింతగా అంతర్భాగమయ్యేందుకు కృషి చేసేలా పార్లమెంటరీ పెద్దలను కొత్త ఉపరాష్ట్రపతి పురిగొల్పాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

**మొదటిపేజీ తరువాయి** – కృతజ్ఞతలు తెలిపారు."అడవులను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో తమ ప్రాణాలను అర్పించినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. వారి ధైర్య సాహసాలను స్మరించడం మనందరి బాధ్యత. వారి త్యాగం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం. ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. గతంలో ఇచ్చిన హామీ మేరకు అమరవీరుల అటవీ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం రూ. 5 కోట్ల నిధులను కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగింది. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అటవీ రక్షకుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, కమ్యూనికేషన్ సదుపాయాలు, వాహనాలను అందించడంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను ఎదుర్కోవడం, సవాళ్లను అధిగమిం చేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అడవులు మన జాతి సంపద. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## బోధన్‌లో ఉగ్రమూలాలు



**మొదటిపేజీ తరువాయి** – ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో నాలుగు గంటల పాటు విచారణ చేసిన తర్వాత కోర్టులో ప్రవేశపెట్టి కస్టడీకి తీసుకుని తమ వెంట తీసుకెళ్లారు.ఆయుధాలు, మందు గుండు సామగ్రి తయారీ : ఈ యువకుడు నిజామాబాద్ నగరంలో బీ-ఫార్మసీ చదువుతున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా ఉగ్రవాదులకు సంబంధించిన యాప్‌లో ఆయుధాలు, మందు గుండు సామగ్రి తయారీ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాడని పోలీసులకు సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. సదరు యువకుడి వద్ద ఎయిర్ పిస్టల్, బుల్లెట్లు సైతం స్వాధీనం చేసుకున్నారు.

**డానిష్‌ను విచారిస్తున్న క్రమంలో :** ఉగ్రవాద కార్యకలాపాలను నిలువరించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పోలీసు బృందాలు, ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నిఘాను విస్తృతం చేశాయి. ఈ నేపథ్యంలో ఝార?ండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో బాంబు దాడులకు కుట్రలు చేస్తున్న డానిష్ అనే ఉగ్రవాదిని పోలీసులు ఇటీవలే అరెస్ట్ చేశారు. డానిష్‌ను విచారిస్తున్న క్రమంలోనే బోధన్ యువకుడి పేరు బహిర్గతమైంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్ రాష్ట్రాల్లో సైతం పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డానిష్ సోషల్ మీడియా ప్రత్యేక యాప్‌ల ద్వారా ఆయుధాల తయారీ, వినియోగం, సమకూర్చుకోవడం వంటి పనులు చేస్తుండగా, అందులో బోధన్ యువకుడు సైతం పాలుపంచుకుంటున్నట్లు ప్రత్యేక బృందాలు గుర్తించాయి. విచారణ జరిపితే ఇంకా ఎంత మంది దీనిలో ఉన్నారన్న విషయం తెలుస్తుంది.

# లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు

**మొదటిపేజీ తరువాయి** – విశాఖలోని వాల్తేర్ రోడ్- వెస్ట్ వింగ్‌లో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్-విశాఖల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి.

ఏకకాలంలో హైదరాబాద్ - విశాఖలో సోదాలు
హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్-3 స్నేహ హౌస్
బంజారా హిల్స్ రోడ్ నెంబర్-2 సాగర్ సొసైటీ
కాటేదాన్ - రాజేందర్ నగర్
ఖైరతాబాద్ కమలాపురి కాలనీ ఫేజ్-1
విశాఖ - వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్

సునీల్ రెడ్డి కంపెనీలు: సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాలపై సిట్ దృష్టి సారించింది. ఇందులో సునీల్ రెడ్డి హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు 4 కార్యాలయాలు, విశాఖలోని రెండు కంపెనీలకు 1 కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు.

ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్
గ్రీన్ స్మార్ట్ ఇన్ఫ్రాకాన్
గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్
శేఖర్ ఫౌండేషన్
గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్
గ్రీన్ కార్ట్ మీడియా
వయోలేటా ఫర్నిచర్స్
గ్రీన్ స్మార్ట్
జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్
గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్

ఇలా 10 కంపెనీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ లిమిటెడ్,ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలు రన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు చేస్తుండడంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు మధ్యంతర బెయిల్ గడువు ముగియటంతో ఎంపీ మిథున్ రెడ్డి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోయారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేసేందుకు మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బెయిల్ గడువు ముగియటంతో మిథున్‌రెడ్డి జైలులో లొంగిపోయారు. మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిథున్‌రెడ్డి జులై 20 నుంచి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.'బిగ్‌బాస్' జాంబియాకు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడ మెటల్, మైనింగ్, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో సుమారు 400 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారని దర్యాప్తులో బయటపడింది. ఈ డబ్బు హవాలా మార్గాలు, డొల్ల కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో ఒక్కో కేసుకు 150 నుంచి 600 రూపాయల వరకు ముడుపులు వసూలు చేసి దాదాపు రూ.3,500 కోట్లు సొంతం చేసుకున్నారని సిట్ తేల్చింది.ఆ మొత్తంలో కొంత స్థిరాస్తి వ్యాపారాలు, ఎన్నికల ఖర్చులు, మరికొంత జాంబియా, దుబాయ్, యూకే, అమెరికాలకు తరలించినట్లు గుర్తించింది. జాంబియాలో ఒక నేత కుటుంబ సంస్థ రాగి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసిందని, అందులో మద్యం ముడుపుల సొమ్ము వాడినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్‌కెసిరెడ్డి, వెంకటేశ్ నాయుడు తదితరులు జాంబియా, టాంజానియా, జింబాబ్వేల్లో మైనింగ్ ప్రాజెక్టులు ప్లాన్ చేసినట్లు సిట్ కనుగొంది.

## ప్రత్యేక విమానంలో నేపాల్ నుంచి సురక్షితంగా రాష్ట్రానికి 144 మంది

**మొదటిపేజీ తరువాయి** –

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి.మంత్రి చొరవతో అధికారులు చర్యలు. నేపాల్ నుంచి పలువురు యాత్రికులను సురక్షితంగా రాష్ట్రానికి తరలిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం 144 మందిని తీసుకుని నేపాల్ నుంచి ఏపీకి.ఆ విమానం విశాఖలో 104 మందిని దించి, ఆ తర్వాత మిగిలిన 40 మందిని తిరుపతి విమానాశ్రయానికి చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు. అందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు.సిమికోట్‌లో చిక్కుకున్న 12 మందిని ప్రత్యేక విమానంలో అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్‌పోర్ట్‌కు తరలించారు. అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో లఖ్‌నవూ చేరుకోనున్నారు. లఖ్‌నవూ నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో నేపాల్‌లోని పోఖ్రాలో చిక్కుకున్న 10 మంది తెలుగు పౌరులు ప్రత్యేక విమానంలో కాఠ్‌మాండూ బయలుదేరినట్లు అధికారులు తెలిపారు. వారంతా కాఠ్‌మాండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలో రాష్ట్రానికి చేరుకోనున్నారు.కాఠ్‌మాండూ సమీపంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అధికారులతో సమన్వయం చేసి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న వారు రాష్ట్రానికి సురక్షితంగా తిరిగివచ్చి ఇళ్లకు చేరే వరకూ సంబంధిత అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే.నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రి నారా లోకేశ్ రెండో రోజు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని లోకేశ్ మంత్రులను, సంబంధిత అధికారులను ఆదేశించారు.సీఎం అభినందనలు : నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సత్వర వేగవంతమైన సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో అనిత, దుర్గేష్?లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నం, సత్వర స్పందన ప్రశంసనీయమని అన్నారు.

# తుంగభద్ర, కాటన్ బ్యారేజ్ లకు కొత్త గేట్లు..!

**మొదటిపేజీ తరువాయి** -ఏపీలో గత ఐదేళ్లుగా కీలకమైన ప్రాజెక్టులు, బ్యారేజ్ లకు సకాలంలో మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రాజెక్టుల భద్రత, నిర్వహణ విషయంలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందులో భాగంగా పలు డ్యామ్ లకు కొత్త గేట్ల బిగింపుతో పాటు మరమ్మత్తులు కూడా చేపడతామన్నారు.సీఎం చంద్రబాబు జల వనరుల నిర్వహణ ఆలోచన విధానం సత్ఫలితాలు ఇచ్చిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గతేడాదితో పోల్చితే గ్రౌండ్ వాటర్ , మేజర్, మీడియం రిజర్వాయర్ లలో నీటినిల్వలు పెరిగాయన్నారు. ఈ ఏడాది వర్షపాతంతో పోల్చితే, మైనస్ 9 శాతం రైన్ ఫాల్ తక్కువగా ఉన్నాకూడా భూగర్భజలాలు, మేజర్, మీడియం రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉన్నాయంటే, అదంతా చంద్రబాబు వాటర్ మేనేజ్మెంట్ వల్లే సాధ్యం అయిందన్నారు. ఈ సందర్భంగా తుంగ భద్ర డ్యామ్ గేట్లు మార్చమని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. 209 కోట్లతో శ్రీశైలం ప్రాజెక్టు లో పెండింగ్ పనులు చేయాలని సూచించారన్నారు. అలాగే కాటన్ బ్యారేజ్ కు కొత్త గేట్ల ఏర్పాటుకు 138 కోట్లు కేటాయించి, వచ్చే సీజన్ కు పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపారు. రాయలసీమ లో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదకరంగా ఉంటే గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. వచ్చే సీజన్ నాటికి గోరకల్లు రిజర్వాయర్ కి మరమ్మతులు పూర్తి చేసేలా 56కోట్లు కేటాయించారని తెలిపారు. గత ఐదేళ్లలో చేయలేని పనిని ఒక్క ఏడాదిలోనే హంద్రీ నీవా పనులు పూర్తిచేసి కుప్పంకు నీరందించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. హంద్రీ నీవా ద్వారా 497 చెరువులకు నీరు అందించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. 2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు వంశధార, నాగావళి, జంఝావతి, మహేంద్ర తనయ, వంటి కీలకమైన 9 ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఏపీలో సచివాలయ ఉద్యోగులకు కీలక బాధ్యత..! ప్రత్యేక యాప్..! వరిక పూడిశెల ప్రాజెక్ట్ కు ఉన్న అడ్డంకులను అధిగమించేలా అనుమతులు తీసుకోవాలని సీఎం సూచించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం లో 1040లిఫ్ట్ లు ఉంటే 613 లిఫ్ట్ లు పనిచేయడంలేదని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రిపేర్లకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీం లు మరుగున పడ్డాయన్నారు. ఐదేళ పాలన విధ్వంసం వైపు తీసుకెళ్లారు. ఐడీసీ నే దీనికి ఉదాహరణ అన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టుకుని రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యమని ఆయన తెలిపారు.

## భారత్, మారిషస్ ఒకే కుటుంబం

**మొదటిపేజీ తరువాయి** –

గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్‌కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

**ఈ విషయం తెలుసా?**

అయితే మరిషస్?లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పంపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది.2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

## 'శబరిమల విగ్రహాల బంగారు పూతలను తిరిగి ఇవ్వాలి'

**మొదటిపేజీ తరువాయి** –శబరిమలలో ప్రధాన ఆలయం ముందు ఉన్న ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూతను అనుమతి లేకుండా తొలగించి, మరమ్మతులు కోసం తీసుకెళ్లడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. విగ్రహ మరమ్మతులకు శబరిమల స్పెషల్? కమిషనర్?, దేవస్థానం బోర్డుకు బెంచ్ నుంచి ముందస్తు అనుమతి అవసరమని గతంలో కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కానీ దేవస్థానం బోర్డు దాన్ని ఉల్లంఘించిందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందుకు దేవస్థానం బోర్డు కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరువాభరణం కమిషనర్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు యోచిస్తోంది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించింది. మరమ్మతులకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని కూడా ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వుల్లో దేవస్థానం బోర్డు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని స్పష్టం చేసింది.

**విషయంపై స్పందించిన దేవస్థానం బోర్డు అధ్యక్షుడు!**

ద్వారపాలక బంగారు పూతను మరమ్మతులు చేయాలని ఆలయ ప్రధాన పూజారి కొద్దిరోజుల క్రితం ప్రత్యేక కమిషనర్?కు తెలిపారు. ఈ క్రమంలో తగినంత సమయం ఇచ్చినప్పటికీ ముందస్తు అనుమతి తీసుకోలేదని దేవస్థానం బోర్డుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీ.ఎస్. ప్రశాంత్ స్పందించారు. "శబరిమల శ్రీ కోవిల్ ముందు ఉన్న బంగారు ద్వారకపాలకాలను అనుమతి లేకుండా తొలగించి చెన్నైకి తీసుకెళ్లారని పలు మీడియా కథనాలు నా దృష్టికి వచ్చాయి. ఈ వార్త నిరాధారమైనది. శబరిమల శ్రీ కోవిల్ ముందు రెండు వైపులా ఉన్న ద్వారకపాలకాల పైన ఉంచిన బంగారు పూత పూసిన రాగి పలకలను మరమ్మతు పనుల కోసం తీసుకెళ్లారు. ఆలయ ప్రధాన పూజారి, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అనుమతితో దీనిని నిర్మించిన చెన్నైలోని సంస్థకు తీసుకెళ్లారు" అని ప్రశాంత్ అన్నారు.అయితే శుక్రవారం నాటికి దేవస్థానం కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బోర్డు సభ్యులు నివేదిక సమర్పించాల్సిందిగా హైకోర్టు ఆదేశించింది. శబరిమల స్పెషల్ కమిషనర్ సమర్పించిన నివేదిక ప్రకారం, అనుమతి లేకుండానే శబరిమల ద్వారపాలక విగ్రహాల బంగారు పలకలను చెన్నైకి మరమ్మతుల కోసం తరలించడం ఒక తీవ్రమైన చర్యగా హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో కోర్టు చర్యలు తీసుకోనుంది.

# భాగ్యనగరంలో దంచికొట్టిన వర్షం





**మొదటిపేజీ తరువాయి** – రామోజీ ఫిల్మ్ సిటీ పరిసర ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. సుమారు గంటన్నర పాటు కురిసిన భారీ వర్షంతో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.

**భాగ్యనగరంలో దంచికొట్టిన వర్షం - హయత్‌నగర్ వద్ద మునిగిపోయిన జాతీయ రహదారి**

మునిగిపోయిన జాతీయరహదారి : భారీవర్షంతో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు జాతీయ రహదారి వరదనీటితో మునిగిపోయింది. ట్రాఫిక్‌కు ఎక్కడికక్కడ అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు కాలనీల్లో వరద నీరు రహదారులను ముంచెత్తింది. అటు పంజాగుట్ట, అమీర్ పేట్, మియాపూర్, కొండాపూర్‌లోనూ భారీవర్షం ముంచెత్తింది.

**భారీ వరదనీటితో వాహనదారుల ఇబ్బందులు**

భారీ వర్షానికి విజయవాడ- హైదరాబాద్ నేషనల్ హైవేపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు వరకు నీరు భారీగా ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి పట్టణం వైపుగా వెళ్లే వాహనాలు భారీ వరదనీటి కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మరోవైపు వాహనదారులు ఇబ్బంది పడకుండా పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు.

**భారీ వరదనీటితో వాహనదారుల ఇబ్బందులు**

చేవెళ్లలో భారీ వర్షాలు : చేవెళ్లలో ఎడతెరిపి లేకుండా నాలుగు గంటల పాటు వర్షం పడటంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ఆలూరు, పామెన, కుమ్మెర, ముడిమ్యాల్, ధర్మసాగర్ గ్రామంలో వాగులు పొంగిపొర్లుతున్నాయి. రాగల నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షాలు : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం, శుక్రవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వచ్చే నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు వెల్లడించారు. బుధవారం సాయంత్రం కూడా సికింద్రాబాద్‌తో పాటు బోయిన్‌పల్లి, అల్వాల్, తిరుమలగిరి, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్?, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షపు జల్లులు కురిశాయి. భారీ వర్షం కారణంగా రహదారులపై నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో హైదరాబాద్ నగరం అతలాకుతలమైంది.

# పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ

## అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు



**సంస్థాన్ నారాయణపురం : (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పుట్టపాక గ్రామానికి విచ్చేసి, చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్, గూడ పవన్ ల ఇంటికి వెళ్లి, వారితో సమావేశమై వారిని శాలువాతో సత్కరించినారు. తదనంతరం పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్దకు విచ్చేసి, కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు గ్రహీతలు సామల భాస్కర్, కొలన్ శంకర్ ను శాలువాతో సత్కరించినారు. అదేవిధంగా పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ గజం గోవర్ధన్, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, ఆర్డీవో, డివో రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపిడిఓ, సిడివో రమాకాంత్, గ్రామ కార్యదర్శి, పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీతలు, గ్రామ చేనేత ప్రముఖులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చటం నా స్వప్నం:

## అడం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** సికింద్రాబాద్ నియోజకవర్గము సీతాఫల్మండి డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ లోని 28 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను బుధవారం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి అడం సంతోష్ తో కలిసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పేద వాడి కన్నీరు తుడవడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేదల కన్నీళ్లు తుడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# అదుపు తప్పిన నల్గొండ ఆర్టీసీ బస్



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 11:(తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం నారాయణపురం వెళ్లే మార్గంలో చోటు చేసుకుంది. బస్సు డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ డిపో కి చెందిన %ు+.05%0045 నంబర్ ఆర్టీసీ బస్సు నల్లగొండ నుండి చౌటుప్పల్ కి వెళ్ళే సమయంలో జనగాం వద్ద ముందుగా వెళ్తున్న కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో బస్సు రోడ్డు పక్కకు ఒరిగింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. కారును తప్పించబోయే క్రమంలో బస్సు అదుపు తప్పడానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. బస్సులో 100 మంది కి పైగా ప్రయాణికులు ఉన్నారు. కానీ అదృష్టవశాత్తూ బస్సులో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు


# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును కలిసిన గుడాల శేఖర్ గుప్త



**(తెలంగాణ సేన) :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు గుడాల శేఖర్ గుప్త గురువారం హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును,మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్త మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని జర్నలిస్టులు ప్రజా సమస్యల మీద వార్త కథనాలు రాస్తూ ప్రజలకు అండగా ఉండాలని, నిష్పక్షపాత వార్తలు రాసిన సమాజ హితం కోసం పనిచేయాలని జర్నలిస్టుల సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉందని రామ చందర్ రావు తెలిపారని అన్నారు.

# శిశు మందిర్ పూర్వ విద్యార్థికి పీజీసెట్ లో ప్రతిభ

## విద్యార్థిని సన్మానించిన పాఠశాల యజమాన్యం



**ముధోల్,సెప్టెంబర్ 11:తెలంగాణ సేన న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థి బర్మొల్ల వెంకటేష్ పీజీసెట్ ఎమ్మెస్సీ ఫిజిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్ సాధించాడు. దీంతో గురువారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధాన చార్యులు రాజు, ఆచార్యులు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన చార్యులు మాట్లాడుతూ మా పాఠశాల నుండి పీజీ సెట్ లో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు.ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని తెలియజేశారు.

# నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి -బ్లూ కోర్టు, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన





**నిర్మల్:సెప్టెంబర్ 11:తెలంగాణ సేన న్యూస్ :** ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగిన నారిశక్తి కార్యక్రమం. నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో ప్రతీ వారం లాగే ఈ వారం కూడా "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఆనందిత ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## – డీఈఓ భోజన్న



**నిర్మల్, సెప్టెంబర్ 11: తెలంగాణ సేన న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తూ వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ఆనందిత ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) దర్శనం భోజన్న అన్నారు, ఈ సందర్భంగా ఫౌండేషన్ సేవలను ఆయన ప్రశంసించారు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోటివేషన్, నైతిక విలువలు, మరియు కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై ఆనందిత ఫౌండేషన్ తరచుగా శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది, ఈ సేవలకు గాను, ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ డీఈఓ భోజన్నను ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమం అనంతరం, డీఈఓ భోజన్న మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన ఈ నైపుణ్యాలను పెంపొందించడానికి ఆనందిత ఫౌండేషన్‌కు విద్యాశాఖ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు..

# దిలావర్‌పూర్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**దిలావర్పూర్:సెప్టెంబర్ 11:తెలంగాణ సేన న్యూస్ :** దిలావర్‌పూర్ మండలంలో గురువారం రోజున నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వివిధ పత్రికలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు కీలక పదవులకు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా మచ్చేందర్ (నమస్తే తెలంగాణ) ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి (ఆంధ్రజ్యోతి) గౌరవ అధ్యక్షుడిగా విజయ్ రాజ్ (ఈనాడు) గౌరవ సలహాదారులుగా వెంక గారి భూమయ్య, (ప్రజాపక్షం) రామ్ సాగర్ (సాక్షి) సిద్ధార్థ (శనార్తి తెలంగాణ ) డి యోగేష్ కుమార్ ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్,వెన్నెల వాక్కు) కోశాధికారిగా సుఖేష్( ఆంధ్రప్రభ) కార్యవర్గ సభ్యులుగా భోజన్న (ప్రజా పక్షంి ముత్యం ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం.



**వేములవాడ, సెప్టెంబర్ 11 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి సెప్టెంబర్ 17 రోజున నరేంద్ర మోడీ పుట్టినరోజు ఉత్సవాల కొరకు సేవా పక్షం కార్యక్రమాల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది అధ్యక్షులు. రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ మోడీ గారి పుట్టినరోజు ఉత్సవాలు 15 రోజులు పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ్ర%శీ% మహేష్ గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు ఉత్సవాలు రక్తదాన శిబిరాలు చిత్రలేఖనం పోటీలు 2కే రన్ ప్రతి ఒక్కరం అమ్మ పేరు మీద మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవాలని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ భారత ప్రధాని భారత నరేంద్ర మోడీ గారి 75వ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షులు పట్టణ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఆయాలకు చీరల పంపిణీ



**ముధోల్, సెప్టెంబర్ 11 (తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని లోకేశ్వరం, బాసర, తానూర్, ముధోల్ మండలాల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయా లకు ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరోజిని గురువారం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడిల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయాల కు రెండు జతల చీరలను పంపిణీ చేసిందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని 180 సెంటర్ లకు గాను 360 చీరలు వచ్చినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ఆయాలు యూనిఫామ్స్ ధరించి విధులకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నల్ల విజయ్, సూపర్వైజర్లు అనిత, వీణ, ఉమా తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు..

## చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝ





**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 11 (తెలంగాణ సేన) :** అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.పి.టి. ద్వారా డైరెక్టర్ సెర్ప్ గోపాల్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, చేయూత పథకం కింద వృద్ధులకు, దివ్యాంగులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, వితంతువులకు, నేతన్నలకు, గీత కార్మికులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, బీడి టేకేదార్లు, డయాలసిస్, ఫిలేరియా పేషెంట్లకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని అన్నారు. ప్రస్తుతం వృద్ధుల పింఛన్ తీసుకుంటున్న వారు మరణిస్తే వారి స్థానంలో జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయడం, హెచ్.ఐ.వి, డయాలసిస్ పింఛన్ పోర్టల్ ఓపెన్ ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సంబంధించి రెండు రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని ఒక రిజిస్టర్ లో మంజూరు చేసిన ఫించన్ దారుల వివరాలు, మరో రిజిస్టర్ లో అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలు రాయాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ దారులు మరణిస్తే వెంటనే పెన్షన్ వారి జీవిత భాగస్వామి కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ జారీ వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని అన్నారు. బర్త్, డెత్ సర్టిఫికెట్ 6 నెలల లోపు మాత్రమే స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు జారీ చేయాలని, 6 నెలల తర్వాత రెవెన్యూ డివిజన్ అధికారికి మాత్రమే ఆ హక్కు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చేయూత పింఛన్ దారులు మరణిస్తే వెంటనే చనిపోయినట్లు మార్కింగ్ చేయాలని అన్నారు. పెన్షన్ తీసుకుంటున్న వారు శాశ్వతంగా వలస పోతే క్షుణ్ణంగా విచారించిన తర్వాత పెన్షన్ తీసి వేయాలని అన్నారు. ప్రజా భవన్ దగ్గర జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను వెంటనే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్టు 3 నుంచి 4 రోజులలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అర్హులైన పేదలకు అందాలని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినట్లయితే ఒకేసారి 20 వేల రూపాయల సహాయం అందుతుందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.

ఆపద్బంధు, జె.బి.వై., ఏఏబివై పథకం లబ్ధిదారులకు ఈ స్కీమ్ వర్తించదని అన్నారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ క్షుణ్ణంగా విచారించి ఆర్డిఓ లకు రిపోర్ట్ అందించాలని, డిఆర్ఓ ద్వారా సెర్ఫ్ కు దరఖాస్తులు పంపడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ ,బ్యాంక్ పాస్ పుస్తకం రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో వీటిని పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు నేతన్న కుటుంబాలలో ఈ పథకానికి ఎవరైనా అర్హులు ఉంటారు లేదు పరిశీలించి ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ సెర్ప్ గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శుల, వార్డ్ ఆఫీసర్లు పోస్టల్ సిబ్బంది సెక్షన్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ ను సన్మానించిన జహంగీర్ గౌడ్



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన గురువన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జహంగీర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపి వినియోగ దారులకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని బ్యాంక్ మేనేజర్ కు తెలపడం జరిగిందని అన్నారు

# విద్యార్థులు పైకి ఎదగాలి అంటే నైపుణ్యం అనే నిచ్చెన ఉండాల్సిందే

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ సెప్టెంబర్ 11 , తెలంగాణ సేన:** : నేటి విద్యార్థులకు డిగ్రీ ఒక పునాది మాత్రమే అని ఇంకా పైకి ఎదగాలంటే నైపుణ్యం అనే నిచ్చెన వాడవల్సిందే, అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉన్నత ఉద్యోగాలలో స్థిర పడాలనే ఉన్నతమైన భవిష్యత్తుకు దారులు వేసుకోవాలని ఏటా కొని లక్షల మంది పట్టభద్రులు కలలు కంటూ ఉంటారని అయితే కళాశాలలో నుంచి కార్యాలయాల వరకు ప్రస్థానం అంత తేలికగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అటు ఉద్యోగాలు ఉన్నాయి, ఇటు పట్టభద్రులైన ఆశావాహులు ఉన్నారు, కానీ ఈ రెండింటి మధ్య పొంతన కుదరడం లేదని భారత దేశంలో ఉన్నది నిరుద్యోగ సమస్య కాదని, ఉద్యోగాలకు అనువైన నైపుణ్యాలు లేని సమస్య అని అన్నారు.

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే నైపుణ్యం అనే నిచ్చెన వాడాలని విధానపరమైన మద్దతు ఉంటే నైపుణ్యాల వృద్ధిని విస్తృత స్థాయిలో చేపట్టవచ్చునని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఋజువు చేసిందని, అయితే ఇప్పుడు చొరవ కావాల్సింది యువ పట్టభద్రుల వైపునుంచని ఉద్యోగాల వెతుకులాటతో పాటు వాటికి తగ్గ నైపుణ్యాలు తమలో ఉన్నాయా? అని కూడా వారు ఆలోచించడం మొదలు పెట్టాలని కోరారు.

టాస్క్

టాస్క్( తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ) ద్వారా ప్రభుత్వం సాంకేతిక అంశాలతో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్, ఇంటర్వ్యూలలో, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడం ఎలా అన్న విషయాలపై ఆన్లైన్ ప్రత్యేక శిక్షణ ఇస్తోందని, రాష్ట్రంలోని 147 ఇంజనీరింగ్ కళాశాలలో, 447 డిగ్రీకళాశాలలో 96 పాలిటెక్నిక్ లలో, 56 ఫార్మసీ, 25 బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలలో నైపుణ్య శిక్షణ కోసం టాస్క్ సేవలు అందజేస్తుందని పేర్కొన్నారు.

ఫార్మా, బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, రంగాలలో అపారమైన అవకాశాలు అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధం కావాలని ఎందుకంటే వారు డిగ్రీలు ఉన్న వాటి కోసం చూడడం లేదు నైపుణ్యం ఉన్న వారి కోసం చూస్తున్నారని నేడు విద్యార్థులకు డిగ్రీ ఒక పునాది మాత్రమే ఇంకా పైకి ఎదగాలంటే నైపుణ్యాలు అనే నిచ్చెన వాడాల్సిందేనని దేశంలోనే మొదటిసారి బి ఎఫ్ ఎస్ ఐ కంన్సారిటియం ఏర్పాటు చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, బీకాం., బీఏ, ఎంబీఏ కళాశాలలో బిఎఫ్ ఎస్సై పాఠ్యాంశాలు రెండో సంవత్సరంలో ప్రవేశపెట్టారని ఇంజనీరింగ్ లో మూడో సంవత్సరం కరికులం మొదలవుతుందని దీని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రంగాలలో ఇంటర్న్ షిప్ దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మొత్తంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ ప్రత్యేకంగా ప్రశంసించాలని దేశంలో 2030 నాటికి ఈ రంగంలో 2.5 లక్షల మంది ప్రతిభావంతులు అవసరం ఉంటుందని బి ఎఫ్ ఎస్ ఐ లో ఉద్యోగ ఖాళీల సంఖ్య ఏటా 10% చొప్పున పెరుగుతుందని సైబర్ సెక్యూరిటీ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా ఇంకో ప్రభుత్వం ప్లాట్ఫారం కావచ్చు అని విధానపరమైన మద్దతు ఉంటే నైపుణ్యాల వృద్ధిని విస్తృత స్థాయిలో చేపట్టవచ్చునని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రుజువు చేసిందని అయితే ఇప్పుడు త్వరగా కావాల్సింది యువ పట్టభద్రుల వైపు నుంచేనని ఉద్యోగ అన్వేషణతో పాటు వాటికి తగ్గ నైపుణ్యాలు తమలో ఉన్నాయా అని కూడా వారు ఆలోచించడం మొదలుపెట్టాలని కోరారు.

# విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్ పై శిక్షణ ఇవ్వాలి...

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడ అర్బన్ లోని కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ







**వేములవాడ, సెప్టెంబర్ 11 (తెలంగాణ సేన) :** విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక ఏఐ టూల్స్ పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది, స్టోర్ రూము, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న భోజన, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు చుట్టూ అపరిశుభ్రత, రహదారి, విద్యాలయం భవనానికి ప్రహరీ లేనట్లు గమనించారు. విద్యాలయం ఆవరణను శుభ్రంగా చేయాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు, ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

### పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని..

పాఠశాలలోని 7వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సోషల్, సైన్స్ ఎకనామిక్స్ కంప్యూటర్స్ పాఠాలను బోధించారు. ఇంటర్ విద్యార్థులకు కంప్యూటర్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులను ఉదయం బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వచ్చే ముందు పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని వచ్చి విద్యార్థులకు సరిగ్గా విద్యాబోధన చేయాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

## -: ఉప ఎన్నికలో సొమ్ము పంచి గెలవడానికి రేవంత్ కుట్ర: కేటీఆర్







**తెలంగాణ సేన న్యూస్ – హైదరాబాద్: :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజలను బెదిరించి, బిల్డర్ల దగ్గర దోచుకున్న డబ్బును పంచిపెట్టే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.హైదరాబాద్ తెలంగాణ భవన్లో రహ్మత్‌నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ??"కాంగ్రెస్కు ఓటేస్తే ఇళ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్టే" అని హెచ్చరించారు. "22 నెలల్లో ఒక్క మంచి పని చేయని రేవంత్ ఇప్పుడు అడ్డదారులు తొక్కుతున్నాడు" అని మండిపడ్డారు. "ప్రజలు కారు గుర్తుకే ఓటేసి, రేవంత్ అహంకారానికి బుద్ధి చెప్పాలి" అని పిలుపునిచ్చారు.ప్రధాని మోదీని పెద్దన్నగా భావిస్తూ రేవంత్ నడుస్తున్నాడనే నిజాన్ని మైనార్టీలు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ముస్లింలను కాంగ్రెస్ 60 ఏళ్లుగా ఓటు బ్యాంక్‌లా వాడుక చేసుకుందని ఆరోపించారు.పెన్షన్లు పెంచలేదని, రైతుబంధు ఆపేశారని, అమ్మాయిలకు హామీ ఇచ్చిన నెలనెలా 2500 ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీత పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, కొరుకంటి చందర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు గ్రామగ్రామాన జరుపాలి..

## సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమారస్వామి పిలుపు..




**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట మండల కమిటి సమావేశం ఈ రోజు నర్సంపేట పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కామ్రేడ్ కత్తి కట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొరబోయిన కుమార స్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో నాటి నైజాం సర్కారును వారి తాబేదారులైన గ్రామాలలోని దొరలు, భూస్వాములు, దేశ్ముకులను, రజాకార్లను తరిమికొట్టి తెలంగాన ప్రాంతంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాట గొప్పదనమని ఆ పోరాటాన్ని ఈ మధ్యకాలంలో ఆ పోరాటం తో సంబంధం లేని బిజెపి, ఆ పోరాటం హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే విధంగా చరిత్రనూ వక్రీకరీస్తు ఆ పోరాటాన్ని తక్కువచేసి,మాట్లాడుతున్న దని ప్రభుత్వము నైజాం అయినప్పటికీ గ్రామాల్లో ప్రజలను పీడించింది దొరలు దేశ్ముకులు హిందువులే అనిఅన్నారు.ఆ పోరాటంలో కుల మతాలకతీతంగా పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడారని అన్నారు. చరిత్రనూ వక్రికరిస్తున్న బీజేపీ మతోన్మదన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. లిఈ సమావేశం లో పార్టీ మండల కమిటి సభ్యులు %ంఎ% అన్వర్, పెండ్యాల సారయ్య, రాజులపటి సురయ్య, జినుకల చంద్ర మౌళి,%జ%. వనచారి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉరేసుకొని ఒకరి మృతి



**ముధోల్,11సెప్టెంబర్ :తెలంగాణ సేన** న్యూస్.ద: మండలంలోని పిప్రి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఒకరు చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ గురువారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన ఆర్. హనుమంతు (44) అనే వ్యక్తి భార్యతో గొడవపడి సోమవారం నుండి ఇంటి వెళ్ళిపోయాడు. కుటుంబీకులు ఎంత వెతికినా దొరకలేదు. గురువారం ముధోల్ మండలంలోని శివారులో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి తమ్ముడు గంగారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## ఈఎంఆర్ఎస్ సొసైటీ ముఖ్య కార్యదర్శి సీత లక్ష్మి






**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని పోగుళ్లపల్లి లోని ఏకలవ్య గురుకుల పాఠశాల లో ఈఎంఆర్ఎస్ రాష్ట్ర స్థాయి క్రీడల పోటీల కార్యక్రమం లో ఈఎంఆర్ఎస్ సొసైటీ ముఖ్య కార్యదర్శి సీత లక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య తో పాటుగా క్రీడలు ముఖ్యమని అన్నారు. విద్యార్థుల్లో వున్నా కళ ను గుర్తించి సరైన మార్గం లో ఉంచేలా గిరిజన శాఖ కృషి చేస్తున్నది..మీ భవిష్యత్ మీ చేతుల్లోనే వుంది. సమాజం పట్ల గౌరవం తో ఉండి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మూడు రోజులు జరిగే క్రీడల్లో అంకిత భావం తో విద్యార్థులు ఆడుకొవాలని కోరారు. గెలుపు ఓటములు సహజమాని శ్రద్ధ మాత్రం మీరు ఆడే క్రిడపై దృష్టి పెట్టాలని అన్నారు క్రీడల్లో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు కార్యచరణలో భాగంగా క్రమశిక్షణ కలిగి ఉంటారు నిరంతరం ఆరోగ్యకరంగా ఉంటారు. రేపటి భవిష్యత్తులో అన్ని రంగంలో విజయం సాధిస్తారు అని అన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 12 - 09 - 2025

# టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ





టీటీడీ ఈవో గా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. గా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందనిఅనిల్‌కుమార్ సింఘాల అన్నారు. టీటీడీఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీపూర్వపు ఈవో శ్యామలరావు నుంచిఆయనబాధ్యతలు స్వీక రించారు. అనంతరం ఆయన శ్రీవారిఆలయంలో టీటీడ బోర్డు మెంబెర్‌సెక్రటరీ ఎక్స్ ఆఫీసియోగా కూడాప్రమాణంచేశారు. స్వామి వారిదర్శనానంతరరంరం ‌నాయ కుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు.%మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుంచి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు.ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. నూతన ఈవో అశోక్ కుమార్ సింఘాల్ టీటీడీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ చైర్మన్ శాలువతో సన్మానించారు

# సీఎం ఏదైనా బావిలో దూకి చావాలి.. చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్



ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా..? అంటూ ప్రశ్నించారు. గత ఏడాదిగా ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. ఉల్లి, టమాటా, చీని రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడూ రోడ్డెక్కలేదని జగన్ తెలిపారు.పాలన ప్రజల కోసమా.. దోపిడీదారుల కోసమా..?'ఏపీలో రైతులకు ఎరువులు అందట్లేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేశాం. ప్రభుత్వం ఉందా..? లేదా..? అనే సందేహం కలుగుతోంది. దోచుకో, పంచుకో, తినుకో అన్నవిధంగా ప్రభుత్వ తీరు ఉంది. ప్రభుత్వం కనీస బాధ్యతను కూడా నిర్వర్తించడం లేదు. లాండ్ ఆర్డర్ మెయింటేన్ చెయ్యట్లేదు. ప్రజలు గొంతు విప్పే పరిస్థితి లేదు. రెడ్ బుక్ అంటూ ప్రజల గొంతు నొక్కుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ లేవు. ఏపీ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. ప్రజలకు అందాల్సిన విద్య, వైద్యం, వ్యవసాయం.. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీకి గురవుతున్నాయి. కూటమి పాలన ప్రజల కోసమా.. లేక దోపిడీదారుల కోసమా..?' అని జగన్ ప్రశ్నించారు.కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు'ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తున్నాయి. రైతుల కోసం పోరాడితే అర్ధరాత్రి నోటీసులు ఇచ్చారు. రైతుల కోసం పోరాటం ో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మీరు ఎరువుల స్కామ్ చేయకపోతే ఈ పరిస్థితి వచ్చేదా..? రెండు నెలలుగా రైతులుఅవస్థలుపడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోంది. ఇంతఅధ్వానమైనప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు.సీఎంసొంత నియోజకవర్గం కుప్పంలోనూరైతులునానా ఇబ్బందులు పడుతున్నారు.రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..?మాప్రభుత్వ హయాంలోఎన్నడూరైతులు రోడ్డెక్క లేదు.అప్పుడులేనిరైతు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి. రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..? మీరు ఎరువుల్ని అందించి ఉంటే, ఈ పరిస్థితి ఉండేదే కాదు. మేం రైతులకు మంచి చేయాలనుకున్నాం. అందుకే రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూశాం. ఆర్‌బీకేలను గాలికొదిలేశారు. ఈ క్రాప్, పీఏసీలను నిర్వీర్యం చేశారు. పంట నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. రైతులకు సున్నా వడ్డీ పథకం ఆపేశారు. ఎరువులను టీడీపీ నేతలే పక్కదారి పట్టించారు. ఎరువుల కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. బ్లాక్ మార్కెటింగ్‌పై ప్రభుత్వ చర్యలు లేవు' అని జగన్ అన్నారు.అవినీతికి పరాకాష్ట'సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పప్పులు, బెల్లాలకు అమ్మేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం.. లెక్కలేనితనం, అవినీతికి పరాకాష్ట. ప్రభుత్వ కళాశాలలు, ఆస్పత్రులు ప్రభుత్వ బాధ్యత. మేము ఐదేళ్లలోనే ప్రతీ జిల్లాకూ ఓ ప్రభుత్వ ఆస్పత్రి తీసుకొచ్చాం. 2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా.. ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కట్టలేదు. సీఎం చంద్రబాబు ఏదైనా బావిలో దూకి చావాలి' అంటూ జగన్ ధ్వజమెత్తారు

# ఆ నాలుగు జిల్లాల్లో భారీ వర్షాలు.. ఎల్లో అలర్ట్ జారీ



ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని హైదరాబాద్ వాతవారణ కేంద్ర తెలిపింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాల కురుస్తాయని వెల్లడించింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతవారణ కేంద్ర తెలిపింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయనివెల్లడించింది. కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట,మహబూబాబాద్? జిల్లాల్లో గురువారం భారీ వర్షాలు పడుతాయనిపేర్కొంది.ఈ నేపథ్య ంలు పలు జిల్లాలకు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. అలాగే హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.దుగుపాటుకు 8 మంది దుర్మరణంరాష్ట్రంలోని పలుచోట్ల బుధవారం పడిన పిడుగుపాట్లకు ఎనిమిది మంది దుర్మరణం చెందారు. ఇందులో నలుగురు రైతులు, ముగ్గురు వ్యవసాయ కూలీలు, మరో వ్యక్తి ఉన్నారు. కాగా మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలు నిర్మల్, జోగులాంబ గద్వాల, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. వివరాలు ఇలా.. నిర్మల్ జిల్లా పెంబి మండలం ఎంగ్లాపూర్‌లోని ఓ పొలంలో ముగ్గురు రైతులు అల్లెపు ఎల్లవ్వ, అల్లెపు ఎల్లయ్య, బండారు వెంకటి పనులు చేసుకుంటున్నారు. భారీ వర్షం కురవడంతో చేనులోని మంచెపైకి వెళ్లారు. పిడుగు పడటంతో మరణించారు. జోగులాంబ గద్వాల జిల్లా భూంపురంలో రైతు తిమ్మప్ప పొలంలో సీడ్‌పత్తి పనికి భూంపురం, పులికల్ గ్రామాలకు చెందిన 20 మంది కూలీ పనులకు వెళ్లారు.వర్షం కురడవంతో తాటి, వేప చెట్ల కిందకు వెళ్లారు. తాటిచెట్టుపై పిడుగు పడింది. దీంతో భూంపురంవాసులు సర్వేశ్ (19), పార్వతి (38), పులికల్‌కు చెందిన సౌభాగ్య (38) మృతి చెందారు. రాజు, జ్యోతి, కావేరికి, తిమ్మప్పకు గాయాలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చీమలగూడేనికి చెందిన నర్సయ్య(55) చేనుకు మంగళవారం రాత్రి కాపలా వెళ్లాడు. పిడుగుపడటంతో నర్సయ్య మరణించాడు. ఖమ్మం జిల్లా సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మహేశ్(31) గ్రామ శివారులో పశువులను మేపుతుండగా పిడుగు పడటంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు సత్తుపల్లి దవాఖానకు తరలించగా మహేశ్ అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఖమ్మం జిల్లా కొమ్మినేపల్లి సమీపంలోని మిరప తోటలో పిడుగుపడటంతో రైతు బావుసింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి

# రూ.వెయ్యి ఇచ్చి.. 1.38 కోట్లు కొట్టేశారు.. మాటలతో నమ్మించి నిండా ముంచిన ఛీటర్స్



వెయ్యి రూపాయలు లాభం వచ్చిందంటూ ఇచ్చి నగరానికి చెందిన ఓ వ్యాపారి వద్ద సైబర్ నేరగాళ్లు రూ. 1.38 కోట్లు కొట్టేశారు. ట్రేడింగ్ పేరుతో వాట్సాప్‌కు మెసేజ్ పంపించిన సైబర్‌నేరగాళ్లు బాధితుడికి అధిక లాభాలిప్పిస్తామని నమ్మించి నిండా ముంచేశారు. ట్రేడింగ్‌లో లాభాలంటూ వ్యాపారికి సైబర్ వల వెయ్యి రూపాయలు లాభం వచ్చిందంటూ ఇచ్చి నగరానికి చెందిన ఓ వ్యాపారి వద్ద సైబర్ నేరగాళ్లు రూ. 1.38 కోట్లు కొట్టేశారు. ట్రేడింగ్ పేరుతో వాట్సాప్‌కు మెసేజ్ పంపించిన సైబర్‌నేరగాళ్లు బాధితుడికి అధిక లాభాలిప్పిస్తామని నమ్మించి నిండా ముంచేశారు. వనస్థలిపురం హరిహరపురం కాలనీకి చెందిన బాధితుడు వృత్తి రీత్యా వ్యాపారి. జూన్ 21వ తేదీన బాధితుడి ఫోన్ నెంబర్‌ను 'డీ18 ఇండియా స్టాక్ పండిట్స్ సర్కిల్' వాట్సాఫ్ గ్రూప్‌లో యాడ్ చేశారు. ఆ తరువాత గ్రూప్ అడ్మిన్లు సురభి గుల్షన్ సింగ్, సొబ్టి అనే వ్యక్తులు ఫోన్ చేసి 'మేం ట్రేడింగ్ చేస్తున్నాం, మీకు అమెరికా, ఇండియా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లపై మెలుకువలు చెబుతామంటూ' నమ్మించారు.ఆ తరువాత 'దేవ ఏ టీమ్ 17' అనే మరో వాట్సాఫ్ గ్రూప్‌లో యాడ్ చేసి, అందులో రోజు వారిగా స్టాక్స్ వివరాలు చెబుతామని, అయితే మీరు ట్రేడింగ్ చేయాలంటే ముందుగా తాము పంపించే లింక్‌ను క్లిక్ చేసి అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బాధితుడు ఆ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు క్రియేట్ చేసుకున్నాడు. అప్పటికే నెల రోజులు గడిచింది. జులై 21వ తేదీన క్యాంట్లిన్ క్యాప్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో రూ. 50 వేలు వెచ్చించి స్టాక్స్ కొనుగోలు చేశాడు. అందులో వెయ్యి రూపాయలు లాభం వచ్చిందంటూ ఆ డబ్బును బాధితుడి ఖాతాలో డిపాజిట్ చేశారు. దీంతో బాధితుడికి వాళ్లపై నమ్మకం బలపడింది. మరుసటి రోజు రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడంతో స్క్రీన్‌పై రూ. 4 లక్షల లాభం కన్పించింది, దీంతో మరో రూ. 3 లక్షలు డిపాజిట్ చేశాడు.వెంటనే మీరు ఇనిస్టిట్యూషనల్ స్టాక్స్ కొనేందుకు అర్హత సాధించారంటూ నమ్మించారు. మీకు 3800 షేర్స్ అలాట్ చేస్తున్నామంటూ రూ. 8.5 లక్షలు డిపాజిట్ చేయించారు. వాటివల్ల రూ.17 లక్షల లాభాలు కన్పిస్తున్నాయి. 'మీ వ్యాలెట్‌కు మేం లోన్ల ద్వారా ఫండ్స్ జమ చేస్తామని, మీరు ఇన్వెస్ట్ చేయండని' ప్రోత్సహించారు. రూ. 1.73 కోట్ల విలువైన 7080 షేర్స్ మీకు అలాట్ చేస్తున్నామంటూ స్క్రీన్‌పై చూపించారు. వాటి వల్ల లాభం రూ. 3.5 కోట్లు వచ్చినట్లు నమ్మించారు.దీంతో బాధితుడు రూ. 65 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు, రెండు మూడు రోజుల తరువాత మీ అకౌంట్ పాజిటివ్‌గా కేటాయిస్తున్నామంటూ దానికి లోన్ వస్తుందంటూ నమ్మించారు. మరుసటి రోజు మొత్తం లాభాలు రూ. 40 కోట్లకు చేరుకున్నాయంటూ నమ్మించారు. దీంతో బాధితుడు రూ. 25 లక్షల వరకు నేరగాళ్లు సూచించిన ఖాతాలో డిపాజిట్ చేశాడు. అప్పటికే దఫ దఫాలుగా బాధితుడు రూ. 1,38,30,000 డిపాజిట్ చేయగా అందులో అప్పటి వరకు వెయ్యి రూపాయలు మాత్రమే తిరిగి వచ్చాయి.స్క్రీన్‌పై రూ. 40 కోట్లు ఉన్నట్లు కన్పిస్తుండగా, అందులో నుంచి రూ.4.6 కోట్లు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ ఇప్పుడు విత్ డ్రా చేసుకోలేరని, మీ లాభాలపై 5 శాతం కమిషన్ అంటే రూ.1.7 కోట్లు చెల్లించిన తరువాతే మీకు విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని మెలిక పెట్టారు. నా వద్ద ఉన్న ఫండ్స్ మొత్తం పెట్టుబడి పెట్టానని, నా వ్యాలెట్‌లో నుంచి కమిషన్ మినహాయించుకొని డబ్బులు ఇవ్వాలని బాధితుడు కోరాడు. అది కుదరదు, కమిషన్ చెల్లిస్తేనే డబ్బు విత్‌డ్రా చేసుకోగలరని తేల్చి చెప్పారు. వాళ్ల వ్యవహారంపై అనుమానం వచ్చిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసి, అనంతరం రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యా యత్నం.. అత్త, అల్లుడు దుర్మరణం.. భార్య, కూతురు పరిస్థితి విషమం



ఏపీలో ఓ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. ఈ ఘటనలో అత్త, అల్లుడు దుర్మరణం చెందగా భార్య, కూతురు పరిస్థితి విషమంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యా యత్నం.. అత్త, అల్లుడు దుర్మరణం.. భార్య, కూతురు పరిస్థితి విషమం ఏపీలో ఓ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. ఈ ఘటనలో అత్త, అల్లుడు దుర్మరణం చెందగా భార్య, కూతురు పరిస్థితి విషమంగా ఉంది. చిత్తూరు జిల్లా కుప్పంకు చెందిన లక్ష్మణమూర్తి కుటుంబం బుధవారం తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరిలో కేఆర్‌పీ డ్యామ్‌పై నుంచి నీళ్ల దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ ఘటనలో లక్ష్మణ మూర్తి , అత్త శారదమ్మ మృత్యువాత పడగా లక్ష్మణమూర్తి భార్య జ్యోతి, కుమార్తె కీర్తికను స్థానికులు కాపాడారు. వీరిని కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్పించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# గన్‌ను తిడితే పదవులు వస్తాయని పోటీ పడుతున్నారు.. కాకాణి ఫైర్




జగన్ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ద్వారా పదవులు వస్తాయని పలువురు నేతలు పోటీ పడి మరీ నోరు పారేసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి విమర్శించారు. జగన్ కాలిగోటికి సరిపోని వారు కూడా ఆయన్ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ద్వారా పదవులు వస్తాయని పలువురు నేతలు పోటీ పడి మరీ నోరు పారేసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి విమర్శించారు. జగన్ కాలిగోటికి సరిపోని వారు కూడా ఆయన్ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి విమర్శల స్థాయి గుర్తించాల్సిన ఉందని పేర్కొన్నారు.నెల్లూరులో కాకాణి గోవర్ధన్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వంపై రైతులు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఏపీ సీఎం చంద్రబాబుకు వైసీపీ నిరసనతో అర్థమైందని అన్నారు. ఇటీవల జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రభుత్వం పోలీసులు అడ్డంపెట్టి నీరుగార్చాలని చూసిందని తెలిపారు. ప్రతిచోట నోటీసులు జారీ చేయడం, హౌస్ అరెస్టులు విధించడం, కేవలం 15 మందితోనే ర్యాలీ నిర్వహించాలన్న నియమాలను కఠినంగా అమలు చేయడం ద్వారా నిరసనకు అడ్డంకులు వేయాలని ప్రయత్నించారని విమర్శించారు. అంతటితో ఆగకుండా అర్ధరాత్రి 1.29 గంటలకు వాట్సాప్ ద్వారా మొబైల్‌కు నోటీసులు పంపించారని అన్నారు.రైతు సమస్యలపై దృష్టి పెట్టకపోవడం, ప్రభుత్వ బాధ్యతల్లో లోపమని కాకాణి అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ మైనింగ్, భూ కబ్జాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. ఏపీఐఐసీ భూములను అక్రమంగా కబ్జా చేసి సిలికాన్ తవ్వకాలను చేపడుతున్నారని అన్నారు

# డిప్యూటీ సీఎం ఫొటో పెట్టొద్దని ఎక్కడ ఉంది.. ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు పిల్‌ను డిస్మిస్ చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉందని విచారణ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. రాజకీయ దృష్టితో ఉద్దేశపూర్వకంగానే ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారని అభిప్రాయపడింది. ఈ మేరకు పిల్‌ను డిస్మిస్ చేసింది.చట్టబద్ధమైన అనుమతులు లేకుండా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారంటూ రైల్వే విశ్రాంత ఉద్యోగి వై.కొండలరావు ఈ పిటిషన్‌ను దాకలు చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట విధానం తీసుకొచ్చే వరకు కార్యాలయాల్లో పవన్ కల్యాణ్ ఫొటో తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్‌తో పాటు వ్యక్తిగత హోదాలో పవన్ కల్యాణ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది.ప్రజాహిత ప్రయోజనాల కోసం చట్టబద్ధంగా కోర్టును ఆశ్రయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. సమాజానికి మేలుచేసే విధంగా, నిజమైన ప్రజా ప్రయోజనాలపైదాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు పిల్‌ను డిస్మిస్ చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉందని విచారణ దృష్టి సారించిన వ్యాజ్యాలను మాత్రమే న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపింది. రాజకీయ లక్ష్యాలతో కోర్టులను వేదికగా మార్చే ప్రయత్నాలు మంచివి కావని హెచ్చరించింది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 12 - 09 - 2025

## హెచ్ఎంపీవీ కలకలం ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా




హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండియాలోనూ కేసులు నమోదు అవుతున్నాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌లో హెచ్ఎంపీవీ కేసులు నమోదు కావడంతో.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అవుతున్నాయి. అంతేకాకుండా హెచ్ఎంపీవీ వైరస్ నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలనే దానిపై డాక్టర్లు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే మన మెనూలో స్వల్ప మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలని చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన త్వరగా కోలుకోనే సామర్థ్యం ఉంటుందని చెబుతున్నారు.

**ఏయే ఆహార పదార్థాలు తీసుకోవాలంటే..?**

యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. అంటే ఉసిరి, ఆరెంజ్, నిమ్మ, రెడ్ పెపర్ తీసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఆరెంజ్, నిమ్మలో కూడా విటమిన్ సీతో పాటు ప్లావినాయిడ్స్, లిమోనాయిడ్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. రెడ్ పెప్పర్‌లో విటమిన్ సీ, విటమిన్ బీ6, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్క కూడా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి మెడిసిన్‌గా పని చేస్తాయి. విటమిన్ డీ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. చేపలు, మష్రూమ్స్(పుట్టగొడుగులు), పాల ఉత్పత్తులు కూడా మంచివి. రెండు రోజులకు ఒకసారి దానిమ్మ తింటే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ గ్రీన్ టీ సేవించొచ్చు.

# చలికాలమంటే భయం!



మా అబ్బాయి వయసు అయిదేండ్లు. చలికాలం మొదలైందంటే చాలు జలుబు, దగ్గుతో బాధపడుతుంటాడు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే నెబ్యులైజర్ వాడమన్నారు. వాడితే తగ్గిపోతుంది. ఇలా ఎండకాలం వచ్చేదాకా నెబ్యులైజర్ వాడాల్సి వస్తుంది. మిగతా కాలంలో బాగానే ఉంటాడు. ఈ సమస్యకు పరిష్కారం సూచించగలరు మీ బిడ్డకు శ్వాసనాళాలు కుంచించుకుపోయే 'హైపర్ యాక్టివ్ ఎయిర్‌వే డిసీజ్' ఉండి ఉండొచ్చు. చల్లని వాతావరణం, దుమ్ము, కాలుష్యం, శ్వాస సంబంధమైన ఇన్ఫెక్షన్ల బారినపడినప్పుడు కొందరిలో శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. ఇలా జరిగినప్పుడు పిల్లల్లో పిల్లికూతల వంటి చప్పుడు వస్తుంది. ఇది పెద్దవాళ్లలో ఉండే ఆస్తమా లాగా ఉంటుంది. ఈ సమస్యకు నెబ్యులైజర్ ఉపశమనం కలిగిస్తుంది. బిడ్డకు పదేపదే ఇలా జరుగుతుంటే దీని నివారణ కోసం చికిత్స కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇన్‌హేలర్ వాడాలి. మన సమాజంలో ఇన్‌హేలర్ వాడకం పట్ల అపోహలు, భయాలు ఉన్నాయి. ఇన్‌హేలర్ తక్కువ డోసులో సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. మీ బాబుని శ్వాసకోశ నిపుణులకు చూపించండి. ప్రివెంటివ్ థెరపీ, ఇన్‌హేలర్ థెరపీ అవసరాన్ని బట్టి తీసుకోండి. ఏ కారణం వల్ల ఈ సమస్య వస్తుందో గుర్తించడం అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. సమస్యకు కారణం తెలిస్తే పిల్లల్ని దానికి దూరంగా ఉంచితే అది పరిష్కారమైనట్టే. డైరీ పెట్టుకుని ఎప్పుడు ఇబ్బంది పడుతున్నాడు ఎంత తీవ్రంగా ఉంది? మందు ఇస్తే, దాని ప్రభావాన్ని రాస్తూ పోవాలి. అలాగే ఎదుగుదల ఎలా ఉందో కూడా రాయాలి. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కూడా దీనికి కారణం కావొచ్చు. మీ బిడ్డ సమస్య ఆస్తమా అయి ఉండొచ్చు. మీ ఇంట్లో ఎవరికైనా ఎలర్జీ, ఆస్తమా వంటి లక్షణాలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. ఆస్తమా అంటే చాలామంది భయపడతారు. పద్ధతి ప్రకారం వైద్యం చేస్తే ఆస్తమాను తగ్గించవచ్చు. ఇప్పుడు మీరు రెండు ముఖ్యమైన పనులు చేయాలి. బిడ్డకు పోషకాహారం ఇవ్వడం ద్వారా ఈ అనారోగ్య సమస్యను తట్టుకునేలా సిద్ధం చేయడం మొదటిది. పిల్లల శ్వాసకోశ వైద్యులు సూచించిన మందులు, ఇన్‌హేలర్ వాడటం రెండోది. వీటివల్ల కొంత ఉపశమనం లభించవచ్చు.

### చలికాలంలో వెచ్చగా ఉండాలా

## అయితే రోజూ లవంగాలను తినండి



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

**కాళ్లు, చేతులు కూడా..**

చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళు ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

**యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..**

లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది.

**అధిక బరువు తగ్గుతారు..**

లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్దకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# కొలెస్ట్రాల్ నుండి డయాబెటిస్ వరకు ఖాళీ కడుపుతో ఈ ఆకులు నమిలితే సూపర్ బెనిఫిట్స్

### అయితే, ఏ ఆకులు తీసుకోవాలి? వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం



మన వంటగదిలో రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్య నిధిగా కూడా ఉండే కొన్ని వస్తువులు ఉన్నాయి. వీటిలో ఒకటి కరివేపాకు.. ఈ చిన్న ఆకు కేవలం వంటకు మాత్రమే కాకుండా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా కొలెస్ట్రాల్ నుండి డయాబెటిస్ వరకు ఖాళీ కడుపుతో ఈ ఆకులు నమిలితే సూపర్ బెనిఫిట్స్ ఉంటాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే, వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..ఆయుర్వేదంలో, కరివేపాకును అనేక వ్యాధులను నయం చేసే సహజ ఔషధంగా పరిగణిస్తారు. అందువల్ల, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీనిని నమిలితే, కొలెస్ట్రాల్, డయాబెటిస్‌ను నియంత్రించడంలో ఇది చాలా ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది**

కరివేపాకు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి , మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తినడం వల్ల గుండె సిరలు శుభ్రంగా ఉంటాయి. గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**చక్కెర స్థాయి సమతుల్యంగా ఉంటుంది**

కరివేపాకు మధుమేహ రోగులకు చాలా మంచిది . ఇందులో ఉండే యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి . దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల ఇన్సులిన్ కార్యకలాపాలు మెరుగుపడతాయి. చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగడం లేదా తగ్గడం అనే సమస్య ఉండదు .

**జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది**

మీకు గ్యాస్, మలబద్ధకం లేదా అసిడిటీ సమస్యలు ఉంటే, కరివేపాకు నమలడం చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

కరివేపాకులో ఉండే ఫైబర్, యాంటీ-ఆక్సిడెంట్లు శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**కళ్ళు, చర్మానికి ప్రయోజనకరం**

కరివేపాకు విటమిన్లలను అందిస్తాయి. ఇవి మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత, ఖాళీ కడుపుతో 5 కరివేపాకులను నమిలి, ఆపై ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# వాయు కాలుష్యం ఎఫెక్ట్ 1000 రోజులు తగ్గుతున్న జీవితకాలం

ఢిల్లీలో ఇటీవల రెస్పికాన్ 2025 అనే సదస్సు నిర్వహించారు. అయితే, ఈ సదస్సులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతదేశంలోని యువత ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు తెలుస్తోంది. భారతదేశంలో వాయు కాలుష్యం తీవ్రమైన ముప్పుగా మారింది. ఢిల్లీలో ఇటీవల రెస్పికాన్ 2025 అనే సదస్సు నిర్వహించారు. అయితే, ఈ సదస్సులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతదేశంలోని యువత ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు తెలుస్తోంది. వాయు కాలుష్యం వల్ల అనేక రకాల శ్వాసకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువతలో ఈ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. చెడు గాలి, బయోమాస్ ఇంధనం వాడకం, స్మోకింగ్ వంటి కారణాల వల్ల యువతలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టిబి రిపోర్ట్ 2024 ప్రకారం, 2022లో భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 199 కొత్త టిబి కేసులు నమోదయ్యాయి. దీనితో పాటు, పెరుగుతున్న న్యుమోనియా కేసులపై కూడా దృష్టి సారించారు. ప్రపంచవ్యాప్తంగా, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాల రేటు న్యుమోనియా కారణంగా ఉందని, దీని రేటు 14% ఉందని వెల్లడించారు. ఈ పెరుగుతున్న కేసుల వెనుక వాయు కాలుష్యం, కలుషితమైన





వాతావరణం ఎఫెక్ట్ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీని వల్ల యువత ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. విషపూరితమైన గాలి భారతీయుల సగటు జీవితకాలాన్ని సుమారు 1,000 రోజులు తగ్గిస్తోందని సమావేశంలో సంచలన విషయాలు చర్చించారు. స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ 2020 నివేదిక ప్రకారం, భారతదేశంలో వాయు కాలుష్యం కారణంగా ప్రజల సగటు ఆయుర్దాయం 1.5 నుండి 2 సంవత్సరాలు (అంటే సుమారు 1000 రోజులు) తగ్గుతోంది. యువత ఆరోగ్య భవిష్యత్తుపై ఇది ఆందోళన కలిగించే విషయమని నిపుణులు అంటున్నారు.

యువత ఊపిరితిత్తుల ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోందని నిపుణులు హెచ్చరించారు. ప్రతి సంవత్సరం దాదాపు 81,700 కొత్త ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. ఈ సంఖ్య పెరుగుతున్న ప్రమాదాన్ని సూచిస్తుంది. గతంలో ఊపిరితిత్తుల వ్యాధులు కేవలం వృద్ధులలో మాత్రమే కనిపించేవి, కానీ ఇప్పుడు ఊపిరితిత్తుల క్యాన్సర్, %జ్బూణ, ఎదీ% వంటి కేసులు యువతలో కూడా వేగంగా కనిపిస్తున్నాయి.

# వెల్లుల్లిని తేనెలో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఖరీదైన మాత్రలు అవసరం లేదు. ఇంట్లో లభించే సహజ పదార్థాలను ఉపయోగించడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అలాంటి అద్భుతమైన ఔషధం వెల్లుల్లి, తేనె మిశ్రమం. ఈ మిశ్రమం ఎందుకు మంచిది? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం.ఇటీవలి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన మాత్రలు వేసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. కానీ, వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి మీరు ఆయుర్వేద సలహాలను సరిగ్గా పాటిస్తే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే.. వెల్లుల్లి, తేనె మిశ్రమం ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? ఈ మిశ్రమం ఎందుకు మంచిది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**

వెల్లుల్లి, తేనె రెండింటిలోనూ యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ ఉదయం వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా జలుబు, గొంతు నొప్పి, తరచుగా వచ్చే జ్వరాలు వంటి సమస్యలు దూరమవుతాయి.

**జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది:**

వెల్లుల్లి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. తేనెలో ఉండే మంచి బ్యాక్టీరియా కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే, సైనస్ సమస్యలను కూడా తగ్గిస్తుంది. దీనితో పాటు, తేనె గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యానికి మంచిది:**

వెల్లుల్లి గుండెకు చాలా మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇది రక్తాన్ని పలుచబరిచి రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.

**శక్తిని అందిస్తుంది:**

తేనె తక్షణ శక్తిని ఇస్తుంది. వెల్లుల్లి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడంలో సహాయపడుతుంది. ఈ రెండింటిలోనూ ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. అవి వృద్ధాప్య ప్రక్రియను కూడా నెమ్మదిస్తాయి. గోరువెచ్చని నీటితో కలిపి తీసుకుంటే, ఇది జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**ఎలా తినాలి?**

తాజా వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి శుభ్రం చేసి, శుభ్రమైన గాజు కూజాలో ఉంచండి. వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా మునిగిపోయేలా వాటిపై తగినంత తేనె పోయాలి. కూజాను మూసివేసి 7 నుండి 10 రోజులు అలాగే ఉంచండి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను నమలండి. అయితే, దీనిని పిల్లలు లేదా మధుమేహం ఉన్నవారు తీసుకోకూడదు.

# షుగర్ ఉన్నవారు రాత్రిపూట ఎన్ని చపాతీలను తింటే మంచిది



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికే షుగర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. షుగర్ కంట్రోల్ లో ఉంటే దీర్ఘకాలం పాటు జీవించవచ్చని అంటున్నారు. అయితే డయాబెటిస్ కంట్రోల్ అవ్వాలంటే డాక్టర్లు ఇచ్చే మందులను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు రోజుకు తగినంత నిద్ర పోవాలి. నీళ్లను తాగాలి. అదేవిధంగా డైట్‌ను కూడా పాటించాల్సి ఉంటుంది. డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు.

**బరువు తగ్గాలి..**

షుగర్ వ్యాధి ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. అయితే బరువు తగ్గడంతోపాటు ఆ బరువు నియంత్రణలో ఉండేలా చూడాలి. దీంతో షుగర్ లెవల్స్ ఎప్పటికీ పెరగకుండా ఉంటాయి. దీనికి గాను ఎప్పటికీ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువును పెంచే ఆహారాలను తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను కూడా పెంచుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో మాత్రం అనేక జాగ్రత్తలను పాటించాల్సిందే. లేదంటే షుగర్ కంట్రోల్ అవదు.

**పుల్కా మాదిరిగా చేసి తినాలి..**

ఇక డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే రైస్‌తో పోలిస్తే చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ కాస్త తక్కువగా ఉంటుంది. పైగా గోధుమ పిండిలో ఫైబర్ ఉంటుంది కనుక చపాతీలను తింటే అంత త్వరగా షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్లనే చాలా మంది రాత్రి పూట భోజనంలో అన్నంకు బదులుగా చపాతీలను తింటుంటారు. బరువు తగ్గాలనుకునే వారు కూడా తమ డైట్‌లో చపాతీలను చేర్చుకుంటారు. రాత్రి పూట రెండు చపాతీలను నూనె లేకుండా పుల్కా మాదిరిగా కాల్చుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట ఎన్ని చపాతీలను తినాలని చాలా మంది సందేహిస్లుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎన్ని చపాతీలు తినాలంటే..?**

చపాతీల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది. అయితే రాత్రి పూట 30 నుంచి 50 గ్రాముల మేర పిండి పదార్థాలు లభిస్తే చాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే మీడియం సైజ్ ఉన్న చపాతీలు అయితే 2 లేదా 3 చాలు. పెద్దవి అయితే 2 చాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇలా చపాతీలను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, దీంతోపాటు షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయని అంటున్నారు. అయితే కొందరు అన్నం మానేస్తున్నామని చెప్పి చపాతీలను అధికంగా తింటారు. ఇలా చేసినా కూడా అనర్థమేనట. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని అంటున్నారు. కనుక రాత్రి పూట పరిమిత మోతాదులో చపాతీలను తింటేనే వీటి ద్వారా ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

# నష్టపరిహార సెస్సు.. రాష్ట్రాలను నిండా ముంచిన మోదీ సర్కారు ఒకే దేశం..

**జీఎస్టీతో ఆదాయానికి గండికొట్టిన కేంద్రం**

**సెస్సు పేరిట వసూలు చేసిన నిధులు దుర్వినియోగం**

**సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తప్పుడు నిర్ణయాలు**

**రూ.6 లక్షల కోట్లు కూడబెట్టి అబద్ధాలు**

**కాగ్ లెక్కలతో నిజానిజాలు తేటతెల్లం**

**అంతటా బలవంతపు విధానాలు, ఒంటెత్తు పోకడలే**

**లబోదిబోమంటున్న బీజేపీయేతర ప్రభుత్వాలు**

ఒకే పన్ను అంటూ జీఎస్టీని తెచ్చిన మోదీ సర్కారు.. రాష్ట్రాల ఆదాయానికి గండికొట్టింది. రాష్ట్ర స్థాయిలో ఉన్న దాదాపు 10 పన్నులను ఎత్తివేయించి నష్టపరిహారం చెల్లిస్తామని మాయమాటలు చెప్పింది. నమ్మిన రాష్ట్రాలను నట్టేట ముంచి అప్పుల ఊబిలోకి నెట్టింది. ఒకే దేశం.. ఒకే పన్ను అంటూ జీఎస్టీని తెచ్చిన మోదీ సర్కారు.. రాష్ట్రాల ఆదాయానికి గండికొట్టింది. రాష్ట్ర స్థాయిలో ఉన్న దాదాపు 10 పన్నులను ఎత్తివేయించి నష్టపరిహారం చెల్లిస్తామని మాయమాటలు చెప్పింది. నమ్మిన రాష్ట్రాలను నట్టేట ముంచి అప్పుల ఊబిలోకి నెట్టింది. సమాఖ్య రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి రాష్ట్రాలపై తమ బలవంతపు విధానాలను రుద్దిన కేంద్రం.. అడుగడుగునా ఒంటెత్తు పోకడలనే అవలంబిస్తూ వస్తున్నది. ఫలితంగా అటు రాష్ట్ర, ఇటు దేశ ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాభిన్నమైపోతున్నాయి. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)తో దేశ పరోక్ష పన్నుల వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అయితే ఈ ఒక్క పన్నుతోనే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలూ కుదేలయ్యాయంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. రాష్ట్ర స్థాయిలోని 9 పన్నులను, జాతీయ స్థాయిలోని 8 పన్నులను మొత్తంగా 17 పన్నులను కలిపి మోదీ సర్కారు జీఎస్టీని తీసుకొచ్చింది. 2017 జూలై 1 నుంచి ఇది దేశవ్యాప్తంగా అమల్లోకి రాగా.. దీనివల్ల రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయానికిగాను పరిహారం కూడా ఇస్తామని చెప్పింది. ఇలా వచ్చినదే జీఎస్టీ నష్టపరిహార సెస్సు. కానీ దీనివల్ల రాష్ట్రాలకు జరిగిన మేలు సంగతి దేవుడెరుగు.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రం కాసుల పంటే పండింది.ఇదీ సంగతి..జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న ఆదాయ లోటును భర్తీ చేసేందుకు నష్టపరిహార సెస్సును కేంద్ర ప్రభుత్వం తీసుకురాగా.. ఈ రెవిన్యూ లాస్ గణనకు 2015-16 ఆర్థిక సంవత్సరాన్ని బేస్ ఇయర్‌గా నిర్ధారించారు. ప్రతీ రాష్ట్రానికీ ఇదే వర్తిస్తుంది. ఈ క్రమంలోనే 2015-16లో జీఎస్టీలో విలీనం చేసిన 9 రాష్ట్ర స్థాయి పరోక్ష పన్నుల వార్షిక వృద్ధిరేటు ఆధారంగా నష్టపరిహార మొత్తాన్ని ఏటా 14 శాతంగా నిర్ణయించారు. ఐదేండ్లపాటు (2017 జూలై 1 నుంచి 2022 జూన్ 30 వరకు) నష్టపరిహార సెస్సును కొనసాగించాలని తీర్మానించారు. ఈలోగా జీఎస్టీ వసూళ్లు పెరిగి అంతా సర్దుకుంటుందన్నది కేంద్రం ఆలోచన. అయితే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ ఇటీవల విడుదల చేసిన అధ్యయనం ప్రకారం 2018-19 నుంచి 2023-24 మధ్య రాష్ట్రాల ఆదాయంపైజీఎస్టీప్రభావాన్నిమూల్య ంక నం చేస్తే..దేశంలోని 18 ప్రధాన రాష్ట్రాల్లో 6 మాత్రమే ఒ క్కొక్క ఏడాది మెరుగైన ఆదాయాన్ని ఆర్జించగలిగాయి.2018-19లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు బేస్‌లైన్ రెవిన్యూ షేర్‌ను అందుకున్నాయి. 2023-24లో కేవలం హర్యానానే దీన్ని సాధించింది.మహారాష్ట్ర మాత్రం 6 ఆర్థిక సంవత్సరాల్లో 2020-21 మినహా మిగతా 5 ఏండ్లు మెరుగైన ఆదాయాన్ని పొందింది. కరోనా, లాక్‌డౌన్‌ల దృష్ట్యా ఆ ఒక్క ఏడాది రాష్ట్ర ఆదాయం అనుకున్నంత స్థాయిలో రాలేదు.వచ్చిన నష్టపరిహారం కలిపినా ఈ 6 ఏండ్లలో 9 రాష్ట్రాలు ఒక్కోసారి బేస్‌లైన్ రెవిన్యూ షేర్‌ను సాధించలేకపోయాయి. 2 రాష్ట్రాలురెండేండ్లు,3రాష్ట్రాలు మూడేండ్లు,1నాలుగుసార్లుబేస్‌లైన్‌రెవిన్యూషేర్‌నుఅందుకోలేకపోయాయి.2015-16తో పోల్చితే 2023-24లో 6 రాష్ట్రాలు మాత్రమే తమ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వాటాను ఎక్కువగా చూపించగలిగాయి.ఆర్బీఐ నుంచి అప్పులుజీఎస్టీ నష్టపరిహారం చెల్లింపులపై కేంద్రం మాటమార్చిన నేపథ్యంలో రుణాల సమీకరణలో భాగంగా ఒక్కో రాష్ట్రం విడివిడిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)ను సంప్రదించడం మొదలుపెట్టాయి. దీంతో పాలనాపరంగా సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్రాల తరఫున ఆర్బీఐ నుంచి రూ.2.7 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వమే రుణంగా తీసుకున్నది. 2020-21లో రూ.1.1 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.6 లక్షల కోట్ల రుణాలను పొందింది. అయితే ఈ అప్పులను రాష్ట్రాలే తీర్చాల్సి ఉంటుందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) చెప్పడం గమనార్హం.రూ.6 లక్షల కోట్ల సెస్సు ఎక్కడ?కారణాలు ఏమైనా ఆర్బీఐ నుంచి తీసుకున్న అప్పులను తామే చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ మేరకు 2022 జూన్ 24న జీఎస్టీ చట్టంలో సవరణల్ని కూడా చేసింది. ఈ క్రమంలోనే 2026 మార్చి 31దాకా జీఎస్టీ నష్టపరిహార సెస్సును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే 2023-24లో కొన్ని రాష్ట్రాలు జీఎస్టీ నష్టపరిహార బకాయిలను అందుకున్నాయి. అయితే సెస్సును పొడిగించి మూడున్నరేండ్లు గడిచినా ఆర్బీఐ నుంచి తెచ్చిన రూ.2.7 లక్షల కోట్ల రుణాన్ని కేంద్రం పూర్తిగా తీర్చలేకపోయింది. మరోవైపు ఇదే సమయంలో జీఎస్టీ నష్టపరిహార సెస్సు ద్వారా కేంద్రం రూ.6.1 లక్షల కోట్లను వసూలు చేయడం గమనార్హం. బడ్జెట్ డాక్యుమెంట్లే సాక్ష్యం. మరి ఈ సొమ్మంతా ఏమైంది? అన్న ప్రశ్నకు సమాధానాలు మాత్రం లేవు.చివరగా..జీఎస్టీ విధానంలో తాజా సవరణలతో.. మూలిగే నక్కమీద తాటిపండుపడ్డ చందంగా తయారైంది రాష్ట్రాల పరిస్థితి. ఇస్తామన్న నష్టపరిహారమే దిక్కులేక దిగాలుగా ఉన్న రాష్ట్రాలకు.. సగానికి తగ్గిన పన్ను రేట్ల స్లాబులతో ఆదాయం ఇంకా క్షీణిస్తున్నది మరి. ఈ క్రమంలోనే ఆగస్టు 29న



దేశంలోని 8 బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆర్థిక, రెవిన్యూ మంత్రులు.. జీఎస్టీ సవరణలతో వాటిల్లుతున్న నష్టాల మాటేమిటి అని కేంద్రాన్ని నిలదీశారు. అయితే ఎప్పట్లాగే మభ్యపెట్టిన కేంద్రం.. ఈ నెల (సెప్టెంబర్) 3న చేయాల్సింది చేసేసింది. ఏదిఏమైనా రాష్ట్రాలకు మాత్రం చట్టపరంగా ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా అన్యాయమే చేస్తున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయిప్పుడు.2019లో ఏం జరిగింది?2019 సెప్టెంబర్‌లో గోవాలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్రం ఒక్కసారిగా అడ్డం తిరిగింది. ఇకపై తాము జీఎస్టీ నష్టపరిహారాన్ని చెల్లించలేమని, ఆర్థికపరమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నామని రాష్ట్రాల ప్రతినిధులకు తేల్చిచెప్పింది. అదే ఏడాది నవంబర్‌లో ఈ మేరకు ఓ అధికారిక ప్రకటనను కూడా విడుదల చేసింది. అప్పట్నుంచి అన్నిచోట్లా బహిరంగంగానే జీఎస్టీతో వాటిల్లుతున్న ఆదాయ నష్టాలను ఆయా మార్కెట్ల నుంచి రుణాలను సమీకరించి పూడ్చుకోవాలని మోదీ సర్కారు వ్యూహాత్మకంగా చెప్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే నష్టపరిహారాన్ని ఎగ్గొట్టింది. తద్వారా జీఎస్టీ చట్టం-2017ను కేంద్రం ఉల్లంఘించినైట్టెంది. జీఎస్టీ అమలు సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'సహకార సమాఖ్య' అంటూ చేసిన వాగ్దానాలూ మంటగలిసిపోయాయి.నిధుల దుర్వినియోగం020లో వచ్చిన కాగ్ నివేదిక ప్రకారం 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో రూ.47,272 కోట్ల జీఎస్టీ సెస్సును రాష్ట్రాలకు నష్టపరిహారంగా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం.. కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ)కు తరలించింది.సెస్సులనేవి నిర్దిష్ట ప్రయోజనాలనుద్దేశించి విధించేవి. అయినప్పటికీ ఆ నిధులను దుర్వినియోగపరుస్తూ సీఎఫ్ఐకి మోదీ సర్కారు అక్రమంగా బదలాయించింది.35 సెస్సులు, లెవీలు, ఇతర చార్జీల ద్వారా 2018-19లో వసూలైన రూ.2,74,592 కోట్లలో రిజర్వ్ ఫండ్స్/బోర్డుల్లోకి బదిలీ అయినవి రూ.1,64,322 కోట్లేనని కాగ్ చెప్తున్నది. మిగతా నిధులన్నీ సీఎఫ్ఐ వద్దే ఉన్నాయంటున్నది.ఒక్క 2018-19లో వసూలైన సర్‌చార్జ్, సెస్సు నిధుల్లోనే 40 శాతం దుర్వినియోగమైనట్టు కాగ్ తేల్చింది. ఇలా ఇన్నేండ్లలో ఎన్ని నిధులు దుర్వినియోగమయ్యాయన్న లెక్కలు తేలాల్సి ఉన్నది

# దిగివచ్చిన ఫ్యూచర్ గోల్డ్.. తులానికి రూ.1.09లక్షల దిగువకు..!



పసిడి ధరలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల పెరుగుతూ వస్తున్నాయి. ట్రంప్ టారిఫ్, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ బలహీన నేపథ్యంలో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ జీవితకాల గరిష్ఠాలకు చేరాయి. పసిడి ధరలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల పెరుగుతూ వస్తున్నాయి. ట్రంప్ టారిఫ్, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ బలహీన నేపథ్యంలో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. ధరలుపెరుగుతూజీవితకాల గరిష్ఠాలకు చేరాయి. తాజాగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశలు,విదేశీమార్కెట్లలో బలహీనంగా ఉండడంతో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు బుధవారం రికార్డు స్థాయి నుంచి దిగివచ్చాయి.తులంధరరూ.1 .09లక్షలదిగువకుచేరాయి. అమెరి కాలో అంచనా వేసిన దానికంటే తక్కువ ఎంప్లాయిస్‌మెంట్‌డేటా ప్రపంచంలోని యూఎస్‌ఆర్థికవ్యవస్థపైఆం దోళనలను రేకెత్తిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఈ వారం చివరలో విడుదలకానున్న ద్రవ్యోల్బణ డేటాను పెట్టుబడిదారులు జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఈ గణాంకాలు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు వైఖరిపై సూచనలు ఇస్తాయని భావిస్తున్నారు. అక్టోబర్ డెలివరీకి బంగారం ఫ్యూచర్స్ ధర రూ.230 తగ్గింది. పది గ్రాములకు రూ. 1,08,830కి చేరుకుంది. డిసెంబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ రూ.249 తగ్గి రూ.1,09,839కి తగ్గింది. కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇటీవలి వరుస ర్యాలీల తర్వాత బంగారం ధరలు జీవనకాల గరిష్టానికి చేరాయి. విదేశీ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మధ్య లాభాల స్వీకరణకు మదుపరులు మొగ్గుచూపగా.. ఇది బంగారం ధరలపై ఒత్తిడి తెస్తున్నది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి ఉంటుందని భావిస్తున్నారు.ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ 'ఎక్స్' పోస్ట్‌లో భారత్, యూఎస్ రెండుదేశాలు స్నేహితులని.. సహజ భాగస్వాములుగా పేర్కొన్నారు. మరో వైపు కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 3,679.02 డాలర్ల వద్ద స్థిరపడ్డాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 40 శాతం పెరిగాయి. 2024లో 27 శాతం పెరుగుదలను నమోదు చేసిన తర్వాత ఔన్సుకు 3,700 మార్కును దాటయని ఆగ్‌మాంట్ పరిశోధన విభాగాధిపతి రెనిషా చైనాని తెలిపారు. సెంట్రల్ బ్యాంకుల ద్రవ్య విధానాలు, యూఎస్ డాలర్ బలహీనపడడం, ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక ఆందోళనలు బంగారానికి డిమాండ్ పెంచాయన్నారు. యూఎస్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధానం సమీప భవిష్యత్‌లో బంగారం ధరల సెంటిమెంట్‌పై బలమైన సంకేతాలను ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# యాప్‌లపై కొరడా.. ప్లే స్టోర్ నుంచి 77 డేంజరెస్ యాప్‌లు తొలగింపు..!

యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. నివేదిక ప్రకారం.. తొలగించబడిన యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది.ఇప్పుడు దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమేయాప్‌లనుప్రచు రించ గలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్‌నుంచిఒకయాప్ అదృశ్యమైతే.. దానిఅర్థండెవలపర్‌దాన్ని తీసివే సినట్లుకాదనిగూగుల్‌వినియో గదారులనుహెచ్చ రించిం ది. తరచుగా దీనికికారణంయాప్‌నియ మాల నుఉల్లంఘి ంచడ మే.అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లోఉంటే.. అదిరన్‌అవుతూనేఉంటు ంది.కానీ ,అదిమరిన్నిఅప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమా దకరమైనదిగా తేలితే.. ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని.. రివ్యూలను చదవాలని..



విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం.. గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది

## 23 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్




ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా మరోసారి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ నెల 23 నుంచి ప్రారంభంకానున్నది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు ఒకరోజు ముందుగానే ఈ ఫెస్టివల్ సేల్‌లో పాల్గొనవచ్చునని తెలిపింది23 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్హైదరాబాద్, ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా మరోసారి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ నెల 23 నుంచి ప్రారంభంకానున్నది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు ఒకరోజు ముందుగానే ఈ ఫెస్టివల్ సేల్‌లో పాల్గొనవచ్చునని తెలిపింది.ఈ ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా 17 లక్షల మందికి పైగా అమ్మకందారులు తమ ఉత్పత్తులను విక్రయించనుండగా, అదే తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నుంచి 80 వేల వరకు ఉంటారని అమెజాన్ ఇండియా డైరెక్టర్ తోట కిశోర్ తెలిపారు

## ధరల తగ్గింపుపై నమ్మకం లేదు.. 75 శాతం మంది కొనుగోలుదారుల అభిప్రాయమిదే జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం





తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కంపెనీలు ధరలు తగ్గిస్తాయా అనేది అనుమానం కొనుగోలుదారుల్లో నెలకొన్నది. దీనిపై దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో అత్యధిక మంది ఇదే అనుమానం వ్యక్తంచేశారు. న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కంపెనీలు ధరలు తగ్గిస్తాయా అనేది అనుమానం కొనుగోలుదారుల్లో నెలకొన్నది. దీనిపై దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో అత్యధిక మంది ఇదే అనుమానం వ్యక్తంచేశారు. జీఎస్టీ రేట్లను రెండింటికి కుదించడంతో నిత్యావసర వస్తువులతోపాటు ఇతర ఉత్పత్తుల ధరలు దిగిరానున్నాయి.కానీ ఆయా సంస్థలు ఈ ప్రయోజనాలను కొనుగోలుదారులకు బదలాయించే అవకాశాలు లేవని అత్యధిక మంది అభిప్రాయపడ్డారు. దేశీయంగా నిర్వహించిన సర్వేలో 42 శాతం మంది ఎటు చెప్పలేకపోగా, 33 శాతం మంది మాత్రం కంపెనీలు గరిష్ఠ రిటైల్ ధరను తగ్గిస్తాయా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో 39 వేల మంది పాల్గొన్నారు. వీరిలో 61 మంది పురుషులు కాగా, 39 శాతం మంది మహిళలు

## రూ.1.13 లక్షలు.. మరో రికార్డుకు చేరుకున్న ధరలు



బంగారం ధరలు చుక్కలనంటుతున్నాయి. రోజుకొక గరిష్ఠ స్థాయికి ఎగబాకుతున్న పుత్తడి ధర మరో ఉన్నత శిఖరాలను అధిగమించింది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర మరో రూ.250 ఎగబాకి రూ.1,13,000కి చేరుకున్నది. బంగారం ధరలు చుక్కలనంటుతున్నాయి. రోజుకొక గరిష్ఠ స్థాయికి ఎగబాకుతున్న పుత్తడి ధర మరో ఉన్నత శిఖరాలను అధిగమించింది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర మరో రూ.250 ఎగబాకి రూ.1,13,000కి చేరుకున్నది. సెంట్రల్ బ్యాంకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, డాలర్ బలహీనపడటం, అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లిస్తుండటంతో వీటి ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర రూ.34,050 లేదా 43.12 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. రికార్డుస్థాయికి చేరుకున్న వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. కిలో వెండి రూ.300 దిగి రూ.1,28,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,657.09 డాలర్లు పలుకగా, వెండి 41.23 డాలర్లుగా నమోదైంది మంది పురుషులు కాగా, 39 శాతం మంది మహిళలు

## ఎ రాణించిన ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు.. లాభాల్లో ముగిసిన మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారంలాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకుదిగడంతో ఇంట్రాడేలోవచ్చినలాభాలన్నీ ఆవిరయ్యాయి దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారంలాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒకశాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పన్ లివింగ్ 8, అరవింద్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి.




# ‘టూమచ్’ విత్ కాజోల్ ట్వింకిల్.. ఓటీటీ ప్రేక్షకుల కోసం బాలీవుడ్ నుంచి సరికొత్త టాక్ షో

బాలీవుడ్ అగ్ర తారలు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓటీటీలోకి అడుగుపెట్టబోతున్నారు. వీరిద్దరూ కలిసి ప్రైమ్ వీడియోలో ఒక కొత్త టాక్ షోకు హోస్ట్‌లుగా వ్యవహరించబోతున్నారు. “టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్” పేరుతో రానున్న ఈ టాక్ షో కాఫీ విత్ కరణ్, బాలకృష్ణ అన్‌స్టాపబుల్ టాక్ షో లాగానే భారతదేశంలోని ప్రముఖ సెలబ్రిటీలతో ఇంటర్వ్యూలు చేయనుంది. మరోవైపు ఈ షోకి షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్స్ అతిథులుగా రానున్నారని సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ టాక్ షో రాబోతుండగా.. తాజాగా ఈ షో స్ట్రీమింగ్ తేదీని ప్రైమ్ ప్రకటించింది. ఈ షోని సెప్టెంబర్ 25 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించింది.



# క్యూరియాసిటీ పెంచుతున్న ‘తెలుసు కదా’

టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఇటీవల ‘జాక్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ బాక్సాఫీసు వద్ద హిట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా సిద్దు జొన్నలగడ్డ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘తెలుసు కదా’. వైవా హర్ష కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అక్టోబర్ 17న థియేటర్స్‌లోకి రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు మూవీ మేకర్స్. తాజాగా, ‘తెలుసు కదా’ చిత్రబృందం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమా టీజర్ సెప్టెంబర్ 11న ఉదయం 11:11 గంటలకు విడుదల కాబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సిద్దు జొన్నలగడ్డ దూరంగా ఉండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి ముగ్గురు బాల్కనీలో నిల్చొని సరదాగా మాట్లాడుకుంటున్న పోస్టర్ షేర్ చేసి క్యూరియాసిటీ పెంచారు. ఈ పోస్ట్‌కు “ప్రేమించడానికి జీవితం నీకు రెండు ఆప్షన్లు ఇస్తుంది.. లవ్ యూ2” అనే క్యాప్షన్ జత చేశారు.

# మాయమై.. మళ్లీ ఇన్నాళ్లకు



ఒక పెద్ద హిట్ ఇచ్చిన దర్శకుడికి.. తర్వాత అవకాశాల విషయంలో అసలే ఇబ్బందీ ఉండదు. కానీ పెట్టుబడి మీద ఐదారు రెట్లు లాభం తెచ్చి పెట్టిన ‘డీజే టిల్లు’ సినిమాను డైరెక్ట్ చేసిన విమల్ కృష్ణ విషయంలో మాత్రం భిన్నంగా జరిగింది. ఆ సినిమా క్రెడిట్ మొత్తం హీరో కమ్ రైటర్ సిద్ధు జొన్నలగడ్డ ఖాతాలోకి వెళ్లిపోవడంతో విమల్ కెరీర్ ముందుకు సాగలేదు. ‘డీజే టిల్లు’ సీక్వెల్ తీయాలనుకున్నపుడు విమల్ పక్కకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలోకి మల్లిక్ రామ్ వచ్చాడు. ‘టిల్లు స్క్వేర్’ను ఎందుకు డైరెక్ట్ చేయట్లేదంటే తనకు వేరే కమిట్మెంట్లు ఉన్నట్లు చెప్పాడు విమల్. కానీ ‘డీజే టిల్లు’ వచ్చిన మూడేళ్ల వరకు విమల్ మరో సినిమా మొదలుపెట్టలేకపోయాడు. ఐతే ఎట్టకేలకు అతను కొత్త సినిమాను ప్రారంభించాడు. చిన్న చిన్న పాత్రలతో మొదలుపెట్టి లీడ్ రోల్‌లో నటించిన ‘సివరపల్లి’ వెబ్ సిరీస్‌తో మంచి పేరు సంపాదించిన రాగ్ మయుర్.. విమల్ కృష్ణ కొత్త సినిమాలో హీరోగా చేస్తున్నాడు. ఇటీవల ‘పరదా’ సినిమాలో అనుపమ పరమేశ్వరన్‌కు జోడీగా నటించిన రాగ్ మయూర్‌ను విమల్ ఒక ఫీచర్ ఫిలింలో ఫుల్ లెంగ్త్ హీరోగా పెట్టి సినిమా తీస్తున్నాడు. అల్లరి నరేష్‌తో ‘ఆ ఒక్కటి అడక్కు’ సినిమా తీసిన చిలక ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. థ్రిల్లర్ చిత్రాలతో మంచి పేరు సంపాదించిన శ్రీ చరణ్ పాకాల ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.




# శివ కార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ఇటీవల ‘మదరాసి’ మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు రాబడుతూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివకార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. ”తమిళ సినిమాలు ఆ నంబర్‌కి చేరువలోకి ఉన్నాయని నేను అనుకుంటున్నాను. మరికొన్నేళ్లలో రూ. 1000 కోట్లు కలెక్షన్లు సాధిస్తాయని నమ్ముతున్నాను. చాలా తమిళ చిత్రాలు ఈ మార్క్‌ని అందుకోలేకపోతున్నాయి. స్టోరీలో నాణ్యత లేకపోవడమో లేదా పాన్ ఇండియా సబ్జెక్ట్ కాకపోవడం వల్లనో దీనికి కారణం అనిపిస్తుంది. మూవీ క్వాలిటీ సంగతి పక్కనపెడితే టికెట్ రేట్లు కూడా తమిళనాడులో చాలా తక్కువగా ఉంటాయి. బెంగళూరు ముంబైలో ఉన్నట్లు ఇక్కడ ఉంటే ‘జైలర్’కు 800-1000కోట్లు వచ్చి ఉండేవి. అలా అని టికెట్ట్ రేట్లు పెంచమని నా ఉద్దేశం కాదు. మా సినిమాలు ఉత్తరాది ప్రేక్షకుల మనసులు గెలుచుకోవాల్సిన అవసరముందని నా అభిప్రాయం” అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. శివకార్తికేయన్‌కు కొందరు సపోర్ట్ చేస్తుంటే మరికొందరు నెగెటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇండరెక్ట్‌గా తెలుగు ఇండస్ట్రీ గురించే మాట్లాడాడని అంటున్నారు.



# క్రిష్-4కు లైన్ క్లియర్.. కానీ

బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన హృతిక్ రోషన్‌ను త్వరలోనే కొత్త అవతారంలో చూడబోతున్నాం. పాతికేళ్ల కెరీర్లో హీరోగానే కనిపించిన అతను.. తొలిసారిగా దర్శకుడి అవతారం ఎత్తబోతున్నాడు. తాను హీరోగా, తన తండ్రి దర్శక నిర్మాతగా వచ్చిన బ్లాక్ బస్టర్ ‘క్రిష్’ ఫ్రాంచైజీలో భాగంగా నాలుగో చిత్రాన్ని స్వయంగా హృతికే డైరెక్ట్ చేయబోతున్నాడు. ఈ ఫ్రాంచైజీలో తొలి మూడు చిత్రాలు కోయీ మిల్‌గయా, క్రిష్, క్రిష్-3 ఒకదాన్ని మించి ఒకటి హిట్టయ్యాయి. వీటిని డైరెక్ట్ చేసిన రాకేష్ రోషన్ చాలా ఏళ్ల కిందటే క్రిష్-4కు స్క్రిప్ట రెడీ చేశాడు. కానీ ఒకవైపు బడ్జెట్ సమస్యలు, మరోవైపు రాకేష్ రోషన్ ఆరోగ్య సమస్యలు ఈ సినిమాకు అడ్డంకిగా మారాయి. క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఈ సినిమాను పట్టాలెక్కించడానికి చాలా ప్రయత్నించాడు రాకేష్. కానీ ఆయన వల్ల కాలేదు. హృతిక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టాల్సి రావడంతో నిధులు సమకూరలేదు. బడ్జెట్ తగ్గిస్తే సినిమా చెడిపోతుందని రాకేష్ రాజీ పడలేదు. ఈలోపు ఆయనకు వయసు పెరిగి, ఓపిక తగ్గిపోయింది. దీంతో తాను ఆ సినిమాను డైరెక్ట్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. హృతిక్‌కే బాధ్యతలు అప్పగించేశాడు.




# పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీతో ‘భద్రకాళి’.. ట్రైలర్ రిలీజ్

తమిళ సంగీత దర్శకుడు కమ్ హీరో విజయ్ ఆంటోని వరసపెట్టి సినిమాలు తీస్తూనే ఉంటాడు. ఈ ఏడాది ఇప్పటికే ‘మార్గన్’ అనే మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌తో వచ్చాడు. ఇప్పుడు పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్?లో ఓ మూవీ చేశాడు. అదే ‘భద్రకాళి’. లెక్క ప్రకారం సెప్టెంబరు 5నే థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ 19వ తేదీకి వాయిదా పడింది. తెలుగు, తమిళంలో ఒకేసారి రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ సాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే థ్రిల్లింగ్, పొలిటికల్ అంశాలు కనిపిస్తున్నాయి. సమాజంలోని దుష్టశక్తుల ఆటకట్టించే శక్తివంతమైన వ్యక్తిగా విజయ్ ఆంటోని పాత?ౖ ఉండనుందని అర్థమవుతోంది. ఈవారం ‘మిరాయ్’, ‘కిష్కంధపురి’ లాంటి తెలుగు చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి. వచ్చే వారం రాబోతున్న ‘భద్రకాళి’కి పెద్దగా పోటీ లేదు. మరి ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి?

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332